



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 315 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 15 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# కృష్ణమ్మ దూకుడు

- వరద ఉధృతికి ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్లు
- 5.59 లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి..
- రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- శ్రీశైలం, సాగర్, పులిచింతలలోకి కొనసాగుతున్న వరద

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి వస్తున్న వరదకు మూసీ, మున్నేరు, కట్టలేరు, బుడమేరు, కొండవీటివాగు ప్రవాహం తోడవడంతో కృష్ణా నదిలో వరద ఉధృతి మరింత పెరిగింది. గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రకాశం బ్యారేజీలోకి 5,59,185 క్యూసెక్కుల ప్రవాహం చేరుతోంది. అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీ 70 గేట్లు ఎత్తి 5,59,185 క్యూసెక్కులను సముద్రంలోకి వదులుతున్నారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో ఎగువన వర్షాలు కురుస్తుండటంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద కొనసాగుతోంది. ఆ రెండు జలాశయాలు నిండుకుండల్లా మారడంతో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు వదిలేస్తున్నారు. ఉప నది భీమాపై మహారాష్ట్రలోని ఉజ్జయిని డ్యామ్ కూడా నిండింది. దాంతో కృష్ణా, భీమా వరద జూరాల మీదుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతోంది. ప్రధాన ఉప నది తుంగభద్ర డ్యాం కూడా నిండిపోయి సుంకేశుల బ్యారేజీ మీదుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద చేరుతోంది. దీంతో గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,72,234 క్యూసెక్కులు చేరుతుండగా.. నాలుగు గేట్లను పది అడుగుల మేర ఎత్తి 1,06,608 క్యూసెక్కులు, కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 65,982 క్యూసెక్కులు.. వెరసి 1,72,590 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌లోకి 1,72,774 క్యూసెక్కులు చేరుతుండగా.. స్పిల్‌వే గేట్లు ఎత్తి, విద్యుదుత్పత్తి కేంద్రం ద్వారా - మిగతా5లో

# కన్నీటి వరద



- 220 మంది గల్లంతు
- కశ్మీర్‌లోని కిష్తవాడ్‌లో గంటపాటు క్లౌడ్ బరస్ట్
- చోసితీ గ్రామాన్ని ముంచెత్తిన భారీ వరద
- విరిగిపడిన కొండచరియలు.. ధ్వంసమైన ఇళ్లు, దుకాణాలు
- బాధితుల్లో మచైల్ మాత భక్తులు, ప్రజలు
- 167 మందిని రక్షించిన సహాయక బృందాలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

జమ్మూకశ్మీర్‌లోని కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా గురువారం చోసితీ గ్రామాన్ని భారీ వరద ముం చెత్తింది. ఈ ఘటనలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు సహా ఏకంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 220 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వారిలో 38 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే దారిలో వాహనాలపై ప్రయాణించగలిగే చిట్టచివరి గ్రామం చోసితీ. జిల్లా కేంద్రానికి - మిగతా6లో



## 65 లక్షల మంది పేర్లు వెల్లడించండి

- ఓటర్ల జాబితా నుంచి ఎందుకు తొలగించారు?.. కారణాలు చెప్పండి
- బిహార్‌లో జాబితా నుంచి తొలగించిన ఓటర్ల విషయంలో ఈసీకి సుప్రీం ఆదేశం
- 19వ తేదీలోగా ఈసీ వెబ్‌సైట్లలో ప్రచురించాలి
- బ్లాక్‌డెవలప్‌మెంట్/పంచాయతీ ఆఫీసుల్లోనూ నోటీసుబోర్డుపై ఆ జాబితాను అతికించాలి
- మళ్లీ దరఖాస్తు చేసుకునేవారు సమర్పించే పత్రాల్లో ఒకటిగా ఆధార్‌నూ పరిగణించాలి

6

## జగన్ కోటపై టీడీపీ జెండా



- సొంత జిల్లాలో దిమ్మతిరిగే తీర్పు
- రెండు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ చిత్తు
- పులివెందులలో వైసీపీ డిపాజిట్ గల్లంతు
- టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6,033 ఓట్ల భారీ ఆధిక్యత
- ఒంటిమిట్టలో వైసీపీ కుదేల్
- దేశం అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి జయకేతనం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరిగిన పులివెందుల, ఒంటిమిట్టలో వైసీపీకి ఓటరు దిమ్మతిరిగే తీర్పునిచ్చాడు. జగన్ అడ్డా పులివెందులలో వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదు. ఒంటిమిట్టలో ఘోర ఓటమిని ఆ పార్టీ మూటగట్టుకుంది. ఈ రెండు చోట్లా తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. సొంత జిల్లాలోనే వైఎస్ జగన్‌కు ఈ ఫలితాలు - మిగతా5లో

## ఆదాయ వృద్ధిపై మరింత దృష్టి పెట్టండి

- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భూముల విలువ పెంచుకుంటూ పోవడం సరికాదని సూచన
- మద్యం రాబడికన్నా.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమన్న సీఎం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో భూముల విలువలు పెంచుకుంటూ పోవడం సరికాదని.. మార్కెట్ విలువలు, ఆస్తుల సమాచారం కోసం డేటా ఎనలిటిక్స్ వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మద్యం ఆదాయం కన్నా.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని స్పష్టం చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ఆదాయార్జన శాఖల ఉన్నతాధికారులతో - మిగతా5లో

## దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు



- పాక్‌కు భారత్ హెచ్చరిక
- "భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ నేతలు తరచూ పూర్తి నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, విద్వేషపూరిత వ్యాఖ్యానాలు చేస్తున్నారు
- పాకిస్తాన్ తన గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత వ్యతిరేక వాణిని తరచూ వినిపిస్తోంది

6



## ఓటు చౌర్యంపై.. బిహార్ నుంచి రాహుల్ సమరం

- 17 నుంచి ఓటర్ అధికార్ యాత్ర
- సెప్టెంబరు 1న పట్నా గాంధీ మైదానంలో ముగింపు
- 'ఓటు చౌర్యం' అనే నీచ పదాన్ని వాడొద్దు: ఈసీఐ
- నైరాశ్యంలో రాహుల్ గాంధీ: రవిశంకర్ ప్రసాద్



## ఉగ్రవాదంపై మానవత్వ పోరాటం

- ఆపరేషన్ సిందూర్ ఆ విధంగానే చరిత్రలో నిలిచిపోతుంది
- స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ముర్ము
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

6

# కన్నీటి వరద



-మొదటిపేజీ తరువాయి

90 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో కొండల మధ్య ఉన్న ఈ గ్రామంపై గురువారం మధ్యాహ్నం 12 గంటలకు క్లౌడ్‌బరస్ట్ విరుచుకుపడింది. సరిగ్గా గంటపాటు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వరద ముంచెత్తింది. వరద దూసుకొచ్చిన సమయంలో గ్రామంలో 1,200 మంది ఉన్నట్లు తెలిసింది. మచైల్ మాత యాత్ర కోసం అప్పటికే చోసితీ గ్రామానికి చేరుకున్న భక్తులు భయకంపితులయ్యారు. సామూహిక వంటశాల(లంగర్)లో పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు. వంటశాలలోకి వరద నీరు చేరింది. పలు ఇళ్లు, దుకాణాలు, సెక్యూరిటీ ఔట్‌పోస్టు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. వీధులన్నీ బురద, బండరాళ్లతో నిండిపోయాయి. కొన్ని ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి. వర్షం, వరద ధాటికి ఇప్పటిదాకా 46 మంది మృతి చెందినట్లు గుర్తించారు.

**మృతదేహాలు ఛిద్రం**

చోసితీలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాలు ముక్కలయ్యాయి. శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చాయి. ఎటుచూసినా రక్తపు మరకలే. మృతదేహాల ఊపిరితిత్తుల్లోకి కూడా బురద చేరింది. పక్కటెముకలు విరిగిపోయాయి. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. బురదను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.
ఇక క్షతగాత్రులు షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని అంటున్నారు. అసలేం జరిగిందో చెప్పలేకపోయారు. గల్లంతైన తమవారి కోసం గ్రామస్తులు, భక్తులు వెతుకున్నారు. వారి రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో కిష్తవాడ్‌తోపాటు రాజౌరీ, ఉదంపూర్, పూంచ్, కథువా తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తావి, చినాబ్, ఉజ్, సురాన్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

**సహాయక చర్యలు వేగవంతం చేయాలి: మోదీ**

కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాల్లో 40 మందికిపైగా భక్తులు, ప్రజలు మృతిచెందడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. సహాయక, పునరావాస చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. క్షతగాత్రులకు అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో ఫోన్‌లో మాట్లాడారు. చోసితీ గ్రామంలో సహాయక చర్యలపై ఆరా తీశారు. బాధితులను ఆదుకోవాలని సూచించారు. క్లౌడ్ బరస్ట్ గురించి తెలిసిన వెంటనే కిష్తవాడ్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ వర్మతోపాటు సీనియర్ అధికారులు చోసితీకి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు రంగంలోకి దిగారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, వరదల నేపథ్యంలో మచైల్ యాత్రను అధికారులు రద్దు చేశారు. ప్రజలు, యాత్రికుల సహాయార్థం కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో తొమ్మిది రోజుల క్రితమే క్లౌడ్ బరస్ట్ సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మరణించగా, గల్లంతైన 68 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు.

**విశిష్టమైన యాత్ర**

మచైల్ మాత యాత్ర జూలై 25న ప్రారంభమైంది. సెప్టెంబర్ 5న ముగియనుంది. చోసితీ నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 9,500 అడుగుల ఎత్తులో మచైల్ మాత ఆలయం ఉంది. ఈ గ్రామం నుంచే యాత్ర ప్రారంభమవుతుంది. యాత్రికులు తొలుత ఇక్కడికి వాహనాల్లో చేరుకుంటారు. తర్వాత కాలినడకన దుర్గా మాత ఆలయానికి వెళ్తారు. ప్రతిఏటా జరిగే ఈ యాత్రలో వేలాది మంది పాల్గొంటారు. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తారు. ఇది చాలా విశిష్టమైన యాత్రగా పేరుగాంచింది. యాత్ర కోసం చోసితీని బేస్‌క్యాంప్‌గా ఉపయోగిస్తుంటారు.

# 65 లక్షల మంది పేర్లు వెల్లడించండి

న్యూఢిల్లీ

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) డ్రైవ్ నిర్వహించి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లనూ వెల్లడించాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. వారిని ఓటర్ల జాబితా నుంచి ఎందుకు తొలగించారో కారణాలు సైతం స్పష్టం చేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీలతో కూడిన ధర్మాసనం నిర్దిష్ట ఆదేశాలు జారీ చేసింది. ఆ వివరాలను.. జిల్లాలవారీగా సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లతోపాటు, బిహార్ ఎన్నికల ప్రధాన అధికారి వెబ్‌సైట్‌లో కూడా ఆగస్టు 19లోగా ప్రచురించాలని సూచించింది. ఏ ఓటరును ఎందుకు తొలగించారనే విషయాన్ని.. ఓటర్ ఐడీ నంబర్ల సాయంతో తెలుసుకునేలా ఆ డాక్యుమెంట్లు ఉండాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఎవరైనా ఓటర్ల జాబితాలో తమ పేరు మళ్లీ చేర్చాలంటూ దరఖాస్తు సమర్పించేటప్పుడు.. వారు గుర్తింపు పత్రంగా ఆధార్‌కార్డును కూడా సమర్పించవచ్చని పేర్కొంటూ పేపర్లలో, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో బహిరంగ నోటీసులు ఇవ్వాలని సూచించింది. ఓటు హక్కుకు సంబంధించి.. ఆమోదించతగ్గ 11 పత్రాల్లో ఆధార్ కార్డును కూడా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

**రాజకీయ పార్టీలకు ఇచ్చాం..**

జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను బూత్‌ల స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్లకు ఇప్పటికే ఇచ్చామని ఈసీ తరఫున వాదనలు వినిపించిన రాకేశ్ ద్వివేది గురువారం కోర్టుకు తెలపగా.. తమ ఓటు ఉందో లేదో తెలుసుకునేందుకు ఓటర్లు రాజకీయ పార్టీల దగ్గరికి ఎందుకు వెళ్లాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. "ఓటర్లు స్థానిక రాజకీయ పార్టీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేని యంత్రాంగం మీ వద్ద లేదా? ఇంటర్‌నెట్ ద్వారా మీరు ఈ పని ఎందుకు చేయకూడదు?" అని జస్టిస్ సూర్యకాంత్ ఈసీని ప్రశ్నించారు. దీనికి రాకేశ్ ద్వివేదీ.. ఓటర్ ఐడీ నంబర్‌తో వెతకడం ద్వారా జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిదీ ఓటర్లు తెలుసుకునే వీలుందని జవాబిచ్చారు. దీనికి ధర్మాసనం.. తొలగించినవారి పేర్ల జాబితానే ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించింది. "చనిపోయిన/ఒకచోటు నుంచి మరోచోటుకు వెళ్లిపోయిన/రెండుచోట్ల ఉన్నవారి పేర్లనుఎందుకు పెట్టరు?" అని జస్టిస్ బాగ్చీ అడిగారు. "మీరు ఆ వివరాలను బహిరంగపరిస్తే.. ఈసీ మీద ఉన్న అభిప్రాయాలు మారుతాయి" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. పారదర్శకత వల్ల ఓటర్లలో విశ్వాసం కలుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో లేనివారి పేర్లు కారణాలతో సహా వెల్లడిస్తే ఓటర్లు పరిష్కార చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని.. కాబట్టి అందరికీ అర్థమయ్యే భాషలో, సామాన్యులకు అనుకూలంగా ఉండే విధంగా.. తొలగించిన వారి పేర్లు వెల్లడించాలని ఆయన స్పష్టం చేశారు. ఉదాహరణకు.. పూనం దేవి అనే మహిళ పేరు తొలగిస్తే.. తన పేరు ఎందుకు తొలగించారో తెలుసుకునేలా ఆ జాబితా ఉండాలని సూచించారు. ఈసీ అప్‌లోడ్ చేసే పత్రాలు 'సెర్చబుల్ ఫార్మాట్'లో.. అంటే, ఓటరు గుర్తింపు కార్డుడ నంబరుతో వెతుక్కోగలిగేలా ఉండాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, వృందా గ్రోవర్ కోరగా జస్టిస్ సూర్యకాంత్ అందుకు అంగీకరించారు. అయితే, ఆ విధంగా ఓటర్ల జాబితాను ప్రచురించాల్సిన అవసరం లేదంటూ 2018లో కమల్‌నాథ్‌కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని రాకేశ్ ద్వివేదీ గుర్తుచేయగా.. డాక్యుమెంట్‌ను అలా వెతుక్కోగలిగేలా రూపొందించడం వల్ల ఏ సమస్యా ఉండదని జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.

**ఇవీ ఆదేశాలు..**

బిహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం జారీ చేసిన ఆరు నిర్దిష్ట ఆదేశాలు..

1)తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రదర్శించాలి. వారిని ఓటరు జాబితాలో ఎందుకు చేర్చలేదో ఆ కారణాన్ని నిర్దిష్టంగా పేర్కొనాలి. ఓటర్ ఐడీకార్డు నంబర్ ద్వారా ఈ సమాచారం తెలుకునేలా ఉండాలి.

2) తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను వెబ్‌సైట్‌లో ప్రచురించిన విషయాన్ని.. బిహార్‌లోని ప్రాంతీయ వార్తాపత్రికల ద్వారా ప్రజలకు ప్రజలకు తెలిసేలా చేయాలి. టీవీ, రేడియో చానళ్లలో వెల్లడించాలి. జిల్లా ఎన్నికల అధికారులకు.. అధికారిక సోషల్ మీడియా ఖాతా ఉంటే దాని ద్వారా కూడా ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి.

3) ఆన్‌లైన్‌లోనే కాక ప్రజలకు మాన్యువల్‌గా కూడా అందుబాటులో ఉండేలా.. ఈ 65 లక్షల ఓటర్ల జాబితాను (తొలగింపునకు కారణాలతో సహా) ప్రతి బూత్ స్థాయి అధికారీ.. తమ తమ బ్లాక్ డెవలప్‌మెంట్/పంచాయతీల్లో నోటీస్ బోర్డుపై అతికించాలి.

4) జాబితాలో తమ పేర్లు లేనివారు ఆధార్ కార్డు ప్రతితో ఫిర్యాదు చేయవచ్చని బహిరంగ నోటీసుల్లో పేర్కొనాలి.

5) ముసాయిదా జాబితాలో లేనివారి పేర్లతో కూడిన సాఫ్ట్‌కాపీని రాష్ట్ర ఎన్నికల అధికారులకు సమర్పించాలి. ఈ మొత్తం జాబితాను బిహార్ సీఈవో వెబ్‌సైట్‌లో ఉంచాలి.

6) వెబ్‌సైట్ జాబితాలో పేర్లను ఎపిక్ (ఓటర్ గుర్తింపు కార్డు) నంబర్ ఆధారంగా వెతుక్కోగలిగేలా ఉండాలి.

**ఓడితే చెడ్డవి.. గెలిస్తే మంచివట!**

రాజకీయ పార్టీలు ఓడిపోయినప్పుడు ఈవీఎంలు చెడ్డవని తిడుతున్నాయని, గెలిచినప్పుడు మాత్రం మంచివే అంటున్నాయని.. తీవ్ర రాజకీయ వైరుధ్యాలున్న వాతావరణంలో తాము పనిచేయాల్సి వస్తోందని.. తాము తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ కోర్టుల్లో సవాల్ చేస్తున్నారని ఈసీ తరఫు న్యాయవాది రాకేశ్ ద్వివేదీ కోర్టుకు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ సహా కొన్ని నిర్ణయాలు తీసుకునే అధికారం రాజ్యాంగంలోని 324వ అధికరణం కింద తమకు (ఈసీ) ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించిన సుప్రీం**
**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భారత ఎన్నికల సంఘం చేస్తున్న దారుణాన్ని తాము తీవ్రంగా ప్రశ్నించామని ఆయన గుర్తుచేశారు. తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాలను బహిర్గతం చేయాలని రాహుల్ డిమాండ్ చేస్తున్నారని.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం అవే ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. పార్లమెంటులో దీనిపై చర్చపెట్టాలంటూ రాహుల్ నేతృత్వంలో తాము అడుగుతుంటే.. స్పీకర్ వాయిదాలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కానీ, సుప్రీంకోర్టు సరైన తీర్పు ఇచ్చిందన్నారు. రాజ్యాంగబద్ధంగా స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎన్నికల కమిషన్ ప్రలోభాలకు గురైతే తీరని నష్టం జరుగుతుందని, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ సమస్య కాదని, దేశంలోని ప్రతి పౌరుడూ ప్రశ్నించాల్సిన అంశమని పేర్కొన్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు

న్యూఢిల్లీ : దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మళ్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు

న్యూఢిల్లీ



భారత్‌ను హెచ్చరిస్తూ పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో స్పందించింది. కవ్వింపు చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేస్తూ దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని పాకిస్తాన్‌ను గురువారం భారత్ హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఒక ప్రకటన విడుదలచేశారు. "భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ నేతలు తరచూ పూర్తి నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, విద్వేషపూరిత వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పాకిస్తాన్ తన గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత వ్యతిరేక వాణిని తరచూ వినిపిస్తోంది. మరోసారి ఏదైనా కవ్వింపు చర్యలతో దుస్సాహసానికి తెగిస్తే తీవ్రమైన పర్యావసా నాలను చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన సత్తాను మీకు రుచి చూపించింది" అని జైశ్వాల్ అన్నారు. ఇటీవల అమెరికాలో పర్యటించినవేళ ట్రంప్ భేటీ సమయంలో భారత్‌నుద్దేశిస్తూ మునీర్ హెచ్చరిక వ్యాఖ్యలు చేయడం తెల్సిందే. " భారత్ కారణంగా పాకిస్తాన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారితే అణుబాంబు ప్రయోగానికికైనా సిద్ధం. మా దేశం ఇబ్బందుల్లో పడితే సగం ప్రపంచాన్ని మాతోపాటు సమస్యల సుడిగుండంలోకి తీసుకెళ్తాం" అని వ్యాఖ్యానించారు. మునీర్ వ్యాఖ్యలపై ఆనాడే భారత్ ఘాటుగా బదులిచ్చింది. " అణు బెదిరింపులకు భయపడేది లేదు. పాతకాలంనాటి అణుబెదిరింపులు ఆపితే మంచిది. అణ్వాయుధాలు ప్రయోగిస్తామనడం పూర్తి బాధ్యతారాహిత్యం. సైన్యం కనుసన్నల్లో పాలన వెళగబెట్టే పాక్ లాంటి దేశం నుంచి ఇలాంటి అణుబెదిరింపులు రావడం అంతర్జాతీయ సమాజానికి అత్యంత ప్రమాదకరం" అని భారత్ ఆందోళన వ్యక్తంచేసింది.

## ఓటు చౌర్యంపై.. బిహార్ నుంచి రాహుల్ సమరం

న్యూఢిల్లీ

'ఓటు చౌర్యం'పై కేంద్ర ప్రభుత్వంతోపాటు.. భారత ఎన్నికల సంఘం(ఈసీఐ)కి వ్యతిరేకంగా గళమెత్తిన కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. ఈ నెల 17 నుంచి సమర శంఖం పూరించనున్నారు. బిహార్ నుంచి ఆయన 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా తమ యాత్ర కొనసాగుతుందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. "ఓటు చౌర్యం అనేది కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం కాదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, 'ఒక వ్యక్తి–ఒక ఓటు' సూత్రాన్ని కాపాడే నిర్ణయాత్మక సమరం మాది. ఈ సమరంతో ఓటు దొంగల ఓటమి జరగాలి. ప్రజలు విజయం సాధించాలి. రాజ్యాంగం విజయం సాధించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. 17న ప్రారంభం కానున్న ఓటర్ అధికార్ యాత్ర.. సెప్టెంబరు 1న పట్నాలోని గాంధీ మైదానంలో జరిగే మహాసభతో ముగుస్తుంది. ఈ ఉద్యమాన్ని విస్తరించేందుకు కాంగ్రెస్ నేతలు గురువారం 'లోక్‌తంత్ర బచావో మషాల్ మార్చ్', ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 7 వరకు 'ఓట్ చోర్.. గద్దీ చోర్' సభలు.. సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 15 వరకు ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కాగా.. గతవారం రాహుల్ గాంధీ బెంగళూరులోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో లక్షకు పైగా ఓట్లు తారుమారయ్యాయంటూ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే..! ఇదే అంశంపై విపక్షాలు పార్లమెంట్‌ను అట్టుడికించాయి. మరోవైపు ఈ అంశంపై రాబర్ట్ వాద్రా తీవ్రంగా స్పందించారు. రాహుల్, ప్రియాంక దేశమంతా తిరిగి, ప్రజలకోసం కష్టపడుతున్నారని, ప్రజలు ఈ పోరాటాన్ని గుర్తించకపోతే.. బీజేపీ తప్పుడు మార్గాల్లో గెలుస్తూనే ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, రాహుల్ గాంధీ నైరాశ్యంలో ఉన్నారని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

**'ఓటు చౌర్యం' పదాన్ని వాడొద్దు: ఈసీఐ**

'ఓటు చౌర్యం' అనే పదాన్ని వాడొద్దంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) సూచించింది. "ఎవరైనా రెండుసార్లు ఓటు వేశారనడానికి ఆధారాలుంటే.. ప్రమాణపత్రంతో సమర్పించండి. అంతేకానీ, ఇలాంటి నీచ పదాన్ని వాడొద్దు" అని స్పష్టం చేసింది. 1951 నుంచి 'ఒక వ్యక్తి – ఒక ఓటు' చట్టం అమల్లో ఉందని గుర్తుచేసింది. కోట్ల మంది ఓటర్లను, లక్షల మంది ఎన్నికల సిబ్బందిని 'ఓటు దొంగలు' అని పిలవడం వారి గౌరవంపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించింది.

## ఉగ్రవాదంపై మానవత్వ పోరాటం

న్యూఢిల్లీ



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల పాశవిక దాడికి దీటైన జవాబుగా ఉగ్రస్థావరాలను నేలమట్టంచేస్తూ భారత్ సర్కార్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శ్లాఘించారు. రక్షణరంగంలో స్వావలంబన దిశలో దూసుకెళ్తున్న భారత్‌ను రాష్ట్రపతి మెచ్చుకున్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. కీలకాంశాలు ఆమె మాటల్లోనే..

**మానవీయ పోరాటానికి మచ్చుతునక**

సెలవుల్లో సరదాగా గడిపేందుకు పహల్గాంలోని లోయ ప్రాంతానికి వచ్చిన అమాయకుల ప్రాణాలను ఉగ్రవాదులు పొట్టన బెట్టుకోవడం అత్యంత అమానవీయం. దీనికి దీటైన జవాబిస్తూ సరిహద్దు వెంట, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారత త్రివిధదళాలు అత్యంత కచ్చిత త్వంతో, సాంకేతిక సామర్థ్యంతో ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశారు. ఉగ్రవాదంపై మానవత్వం చేసిన పోరాటానికి ఆపరేషన్ సిందూర్ ఒక ప్రబల నిదర్శనం. ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరులో ఆపరేషన్ సిందూర్ ఒక కీలక ఘట్టంగా నిలిచి పోతుంది. రక్షణరంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' విజయానికి ఆపరేషన్ సిందూర్ కొలమానం.

**అవినీతిని సహించలేని సుపరిపాలన**

ప్రజాస్వామ్య వృక్షానికి అవినీతి, వంచన ఫలాలు కాయొద్దని గాంధీ హెచ్చరించారు. ఆయన ఆదేశా లను శిరసావహిస్తూ దేశం నుంచి అవినీతిని కూకటి వేళ్లతో పెకలించాలి. అవినీతిని సహించలేని సుపరి పాలన కావాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వంటికి స్వదేశీ స్ఫూర్తిని కొనసాగిస్తున్నాయి. దేశీయ ఉత్ప త్తులను కొందాం, వినియోగిద్దాం అని సంకల్పం తీసుకుందాం.

**కశ్మీర్ రైలుతో పర్యాటకం, వాణిజ్యం పైపైకి**

కశ్మీర్ లోయలో చినాబ్ నదిపై నూతన రైలు వంతెన మన భారతీయ ఇంజనీరింగ్ అద్భుతం. అంజీఖడ్ తీగల వంతెన సైతం కీలకమైంది. చినాబ్ నది మీదుగా కశ్మీర్‌కు తొలిసారిగా నూతన రైళ్ల రాక పోకలు ఆరంభమై కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యం మరింత ఊపందుకుంటోంది. రైళ్లు అక్కడికి

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 15 ఆగస్టు 2025




www.viswamvoice.com

## పల్లవెంకన్న నర్సరీలో రెపరెపలాడిన త్రిరంగ్....

స్వదేశీ వస్తువుల కొనుగోళ్లకు ప్రాధాన్యత ఇచ్చి రూపాయి విలువ పెంచాలని సందేశం.....




**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కడియం పల్ల వెంకన్న నర్సరీలో త్రివర్ణ జెండా రెపరెపలాడింది.. పంద్రాగస్టు వేడుకను దృష్టిలో పెట్టుకొని నర్సరీ యాజమాన్యం ప్రతి ఏటా మొక్కల కూర్పుతో స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెబుతుంది. ఆ ఆకృతిలో ఏదో ఒక సందేశాన్ని నింపుతుంది..ఈ ఏడాది కూడా అద్భుతమైన కూర్పుతో 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను నర్సరీ యాజమాన్యం పల్ల సత్యనారాయణమూర్తి, వెంకటేష్,వినయ్ లు తెలిపారు. అమెరికా వంటి సంపన్న దేశాలు తీసుకున్న నిర్ణయంతో రూపాయి విలువ ఎక్కడ తగ్గకుండా మనమే స్వదేశీ వస్తువులకు కొనుగోళ్ల కు ప్రాధాన్యత ఇవ్వాలని వారు సందేశాన్ని ఇచ్చారు.బోర్డర్ రకానికి చెందిన కొన్ని వేల మొక్కలతో మేడిన్ ఇండియా..ఇండిపెండెన్స్ వంటి అక్షర రూపాలు ఇవ్వడంతో పాటు మన జాతి గౌరవమైన ముచ్చటైన మూడు రంగుల జెండాను తీర్చిదిద్దారు. భారత పౌరుడు ఓ చేత్తో ఆ జెండాను ఎత్తుకొని మరో చేత్తో రూపాయికి మరమ్మత్తు చేయడానికి ఉపక్రమిస్తున్నట్లు చక్కని సందేశాన్ని ఆ నిడివిలో అమర్చారు..నర్సరీ యాజమాన్యం స్ఫూర్తికి సృజనాత్మకతకు ఇది అద్దం పడుతుంది.

## కుంగుతున్న రోడ్లు... కూలుతున్న డ్రైన్లు

**హైదరాబాద్ :** గత వారం రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వ ర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఏ డివిజన్ చూసిన అడుగడుగునా ప్రమాదం పొంచి ఉంది..... అసంపూర్తిగా మిగిలిన ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ముంపు సమస్య తీరకపోగా... మరింత ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాల వరద నీరు పారుతుండడంతో ఎక్కడ మ్యా న్ హోల్స్ తెరిచి ఉన్నాయో?...ఎక్కడ డ్రైనే జీ పొంగిందో? ఎక్కడ రోడ్డు కుంగుతుందో? తెలియని అయోమయ, ఆ భద్రత పరిస్థితి. ఎక్కడ కరెంట్ తీగలు తెగిపడుతాయో... ఎక్క డ కరెంట్ స్తంభాలు కూలి పడుతాయో అని ప్రజలు బిక్కుబిక్కున గడుపుతున్నారు. వాన వస్తే తమ ఇంటి నుంచి ఆచితూచి అడుగు లు వేస్తున్నారు. నియోజకవర్గంలో గత వా రం రోజులుగా ఇదే సమస్య వెంటాడుతుంది. సమస్యలను చక్కదిల్లాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు ఉత్సవ విగ్రహాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంటూ ప్రజల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆయా డివిజన్లలో వరద ముంపు పనులు, డ్రైనేజీ పనులు పూర్తి కాలేదు. కొన్ని కాలనీల్లో ప్రారంభించి, మధ్యలో వదిలేయగా... కొన్నిచోట్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. భారీ వర్షాలు కురుస్తుండడంతో చాలా ప్రాంతా లు చెరువులను తలపిస్తున్నాయి. నీటిని తొ లగించేందుకు చాలాచోట్ల మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి.ఇటీవల టీకేఆర్ కమాన్ రో డ్డు పరిధిలో ఓ ఫుడ్ డెలివరీ బాయ్ నాలా లో పడి అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. వరదలో రోడ్డు కనిపించకపో వడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. హయత్ నగర్ జాతీయ రహదారి పై సర్వీస్ రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. శివారు ప్రాంతాలు, లోతట్టు కాలనీల్లో ముంపు నివారణకు ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. అయితే, పనులన్నీ వానాకాలం రాక ముందే పూర్తి చేయాలి, కానీ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వివిధ కాలనీల్లో పనులన్నీ అసంపూర్తిగా మిగిలిన ఉంటున్నాయి. ముంపు నివారణ పనులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నా...అధికారుల అలసత్వంతో సకా లంలో పనులు పూర్తి కావడం లేదు. వేసవికాలంలోనే డ్రైనేజీ పైప్ లైన్లు, నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి. డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు, ఓపెన్ నాలాల్లో పూడికతీత, కొత్తగా నాలాల నిర్మాణం చేపట్టి ముంపు సమస్యలను పరిష్కరించాలి. కానీ, జీహెచ్ఎంసీ అధికారులు కార్యాలయాల్లో కూర్చుని ఉంటే పనులు ఎలా పూర్తవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అజమాయిషీ లేకపోవడం... నిధులు సరిపోవడం లేదని... బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు చేపట్టిన పనులను పూర్తి చేయడం లేదు. బీఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం వనస్థలిపురం, మన్సూరాబా ద్, హయత్ నగర్, నాగోల్ డివిజన్లలో అనే క కాలనీల్లో చేపట్టిన డ్రైనేజీ, ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలు సగంలో నిలిచాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో నాణ్యతా ప్రమాణాల లోపంతో నిర్మించిన డ్రైనేజీలు, రోడ్లు భారీ వర్షాలకు కుంగి, కూలిపోతున్నాయి. కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులు నాణ్యత లేకపోవడంతో స్వల్పకాలంలోనే కూలిపోతున్నాయి. చైతన్యపురి, కొత్తపేట, గడ్డి అన్నారం, లింగోజిగూడ డివిజన్లలోని అనేక కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి.మరమ్మతులు లేకపోవడంతో ప్రమాదకరం గా మారుతున్నాయి. వానాకాలంలో వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆయా డివిజన్లలో చేపట్టిన బీటీ రోడ్లు కుంగిపోతున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్లు పనితీరుకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్ రిహార్సల్స్‌ను ఎస్పీ పరిశీలన





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లాలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నేడు జరగబోయే ఆగస్టు15వ తేదీన నిర్వహించే 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక పెరేడ్ రిహార్సల్స్, భద్రతా పోలీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు.దీనిలో భాగంగా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించి, అనంతరం పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీస్ బలగాల పెరేడ్ ప్రదర్శనను తిలకించారు. ఎస్పీ మాట్లాడుతూ పెరేడ్ ఏర్పాట్లు బాగున్నాయి అని అన్నారు. ఇదే స్ఫూర్తితో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కూడా పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చెయ్యాలని సూచించారు. జెండా వందనంనకు విచ్చేయు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు మరియు ప్రజలకు సరియైన సదుపాయాలు, బందోబస్తు, భద్రతపై పలు సూచనలు చేసినారు. కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ డి ఎఫ్ ఎం డి ద్వారా తనిఖీ చేసి పంపాలని, వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటూ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళికృష్ణ, అడిషనల్ ఎస్పీ( ఏఆర్)ఎల్. చెంచి రెడ్డి, డి.ఎస్.పి (ఏ.ఆర్) రవికుమార్, ఆర్.ఐ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎంపీ లకు అవయవదానంపై అవగాహన

**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** మరణానంతరం అవయవాలు దానం తో మరో పది మంది ప్రాణాలు కాపాడవచ్చని రాజమండ్రి కి చెందిన సన్ స్టార్ హాస్పిటల్ వైద్యులు జమ్ము డాక్టర్ కోదండరామ్, డాక్టర్ నక్కా సుధాకర్ లు అన్నారు. బుధవారం పొలమూరు స్థానిక శ్రీనివాసం ఫంక్షన్ హాల్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం పురస్కరించుకుని అవగాహన సదస్సు మండల వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సన్ స్టార్ ఆసుపత్రి న్యూరోసర్జన్ డాక్టర్ జమ్ము కోదండరామ్ మాట్లాడుతూ అవయవ దానం యొక్క ప్రాముఖ్యత పెంచడానికి ప్రతి సంవత్సరం ఆగష్టు13వ తేదీన అవయవ దాన దినోత్సవం నిర్వహిస్తున్నారని ఒక వ్యక్తి అవయవ దానం వలన పది మంది ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.ప్రభుత్వం వారి జీవన్ దాన్ పదకం పై అవగాహన కల్పించారు. అలాగే మెదడుకు వచ్చే రుగ్మతలను ఎలా గుర్తించాలి, ఏవిధమైన ప్రాథమిక వైద్యం అందించాలో వివరించారు.ఎమర్జన్సీ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ మరణించిన వ్యక్తి మూత్రపిండాలు,గుండె,క్లోమం,కళ్ళు, మరియు ఊపిరితిత్తులు వంటి అవయవ దానాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరూ



అవయవదానం పై అవగాహన కల్పించాలని అన్నారు.గైనకాలజిస్ట్ డాక్టర్ కె భాగ్యప్రీతి గర్భకోశ వ్యాధులపై అవగాహన కల్పించారు. యూరాలజిస్ట్ డాక్టర్ కె హరీష్ కిడ్నీ లో వచ్చే రాళ్ళు గురించి వివరించారు. అలాగే కిడ్నీ దానం చేసేటప్పుడు తీసుకునే జాగ్రత్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మీడియా కన్వీనర్, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి పీ చిన్ని, మండల కార్యదర్శి డి సాయి రామారెడ్డి,కోశాధికారి నీలంశెట్టి శ్రీనివాస్,ఎన్ఎస్ చలం,కేఎస్ఎన్ మూర్తి, పి బాలసుబ్రహ్మణ్యం, డీఎమ్ వెంకటపతి రాజు,ఇజ్జు తిరుపతి రావు, సాగి సూర్య నారాయణ రాజు,ఎన్ నరేంద్రరెడ్డి,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం... వారి కుటుంబం అభివృద్ధి చెందుతాయని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ పొందిన సుమారు 200 మంది మహిళలకు గురువారం వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నగరంలోని మహిళల కోసం వివిధ ప్రాంతాల్లో ఐదు కుట్టుశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నారాయణపురం, తుమ్మలోవ, దబ్బా వారి సత్రం, మున్సిపల్ కాలనీ ప్రాంతాల్లో సుమారు 628 మంది మహిళలు కుట్టుమిషన్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త సెంటర్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత కలిగిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని గత ఏడాది దీపావళిని నుంచి అందించడం జరుగుతొందని గుర్తు చేశారు. అయితే గ్యాస్ సబ్సిడీ జమ విషయంలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, సబ్సిడీ సొమ్ము ఇవ్వడం కంటే గ్యాస్ సిలిండర్ అందించేందుకు యోచన చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు...సహకారాన్ని మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. 13వ డివిజన్ ఇంచార్జ్ కప్పల వెలుగుకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, కొల్లు బుజ్జి, కిలపర్తి శ్రీను, బొర్రా చిన్ని, ఈతలపాటి రవి, కంటిపూడి రాజేంద్రప్రసాద్, బంగారు నాగేశ్వరరావు, చోప్పేర్ల వీరభద్రరావు, చాపల చిన్నరాజు, కొడమళ్ళ శ్రీను, బత్తుల కిరణ్ బాబు, రాయి అప్పన్న బాబు, చింతా జోగి నాయుడు,రఫీక్ రాజా,యర్రంశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రగణపతి ఆలయంలో రాట ముహూర్తం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 23 వార్డు నందివాడ వారి వీధిలో వజ్రగణపతి గణపతి ఆలయంలో ఈ ఏడాది నిర్వహించనున్న 24వ వినాయక చవితి ముహోత్సవాలకు సంబంధించి బుధవారం ఉదయం రాట ముహూర్తం చేసారు. మాజీ కార్పొరేటర్, చందా సత్రం మాజీ చైర్మన్ వాక చర్ల కృష్ణ,సూర్య కుమారి దంపతులు,పొత్తూరి యతిరాజూ సంపత్ కుమార్,రేణుక దంపతులు పుజాకార్యక్రమం నిర్వహించి,రాట ముహూర్తం నిర్వహించారు.పొత్తూరి సత్యనారాయణ, పేరకం వెంకట సీతారామ్, మారడుగుల సుబ్బయ్య, మహేంద్ర, నట్టా బాబి, పెరుముళ్ళు సత్యనారాయణ,దత్తాత్రేయ కాంతం, వాసంశెట్టి సుబ్బారావు, యలమర్తి చిరంజీవి, పెరుముళ్ళు గోపాలకృష్ణ, మహిళా సమాజం నుంచి వాణి, శిరిష, హేమ,తులసి, సుమ, మహాలక్ష్మి,రేఖ, సరస్వతి భవాని, కమిటి సభ్యులు వానపల్లి మురళి కృష్ణ, విఠల్ మోరే,కనమర్లపూడి చంద్రకాంత్, నంబూరి కృష్ణచైతన్య,సరిదే ధన వేంకటేశ్వరరావు,అనిల్, పొన్నాడ అప్పలరాజు,ఎండూరి సత్యనారాయణ, యడ్ల రామారావు, వాసంశెటి సుబ్బారావు వాకచర్ల భరత్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రౌతుని కల్సిన కొరియర్ సంఘ సభ్యులు

ఛాంబర్ నామినేటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ కి రౌతు అభినందన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి కొరియర్స్ సంక్షేమ సంఘం తరపున ఛాంబర్ అఫ్ కామర్స్ కీ డైరెక్టర్ గా నామినేట్ అయిన తమ్మనశ్రీరామ కృష్ణ (శ్రీరామ్)తో కలిసి కొరియర్ సంఘం అధ్యక్షుడు పెదిరెడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు రౌతు సూర్య ప్రకాశ రావుని బుధవారం మర్యాద పూర్వకంగా గా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతు ఛాంబర్ డైరెక్టర్ గా నామినేట్ అయిన శ్రీరామ్ కి శుభాకాంక్షలు తెలియజేసి,ఎంతో ప్రతిష్టాత్మకమైన ఛాంబర్ డైరెక్టర్ అవ్వడం పూర్వ జన్మ సుకృతంఅని. ఛాంబర్ సమావేశాలకు హాజరై సంఘం సభ్యుల సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు.కొరియర్స్ కుటుంబ సభ్యులకు యే సమస్య వచ్చినా అన్ని వేళలా మీకు అండ గా ఉంటానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా అధ్యక్షుడు పెదిరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ రౌతు హయాంలో మా కొరియర్ సభ్యులకు ఇళ్ళు ఇచ్చారని, పీఎం సహాయనిధి నుండి కొరియర్ సభ్యుడు ఆపరేషన్ కీ సహాయ పడ్డారని, సంఘం సభ్యులు అనేక సమస్యలను పరిష్కారం చేసి సహాయ పడ్డారని గుర్తు చేశారు. సంఘం సాధించిన అనేక విజయాలలో రౌతు పాత్ర మరువలేనిదని పెదిరెడ్ల తెలియజేసారు. గౌరవ అధ్యక్షులు కడలి ఏడుకొండలు, సంఘం గౌరవ సలహాదారులు మానేపల్లి వెంకన్నబాబు, ఆకుల శ్రీనివాస్, కొత్యాల సుబ్బా రాయుడు,ఉపాధ్యక్షులు తలుపురి ప్రసాదరావు, ఎండి ఉస్మాన్,గోదావరి వెంకట జనార్దన్,ఎస్కె షబ్బీర్, ఆరవ వీర వెంకటేష్, జాయింట్ సెక్రటరీ హరిదాస్ సుబ్రహ్మణ్యం, లంక జనార్దన్, గ్రంధి వీరపండు, సభ్యులు తమ్మన గుప్తా, గంగాధర్, యుగంధర్, టి.రమణ, టీవీవీఎస్ఎన్ మూర్తి, బాబీ, హరికుమార్, కెడిఎంవి ప్రసాద్, నాయుడు, జివి పండు, కొరియర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ఆదిత్య విద్యార్థులు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆదిత్య స్కూల్ ఆఫ్ అనిమేషన్,ఆదిత్య బిజినెస్ స్కూల్,ఆదిత్య డిగ్రీ,పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్,ఆదిత్య డిగ్రీ పీజీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు సంయుక్తంగా ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ రాజమండ్రి ఏపీఎస్ఆర్టీసీ బస్ కాంప్లెక్స్, వీ.ఎల్ పురం,తిలక్ రోడ్ ప్రధాన ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డా. జి.వి.ఎస్.నాగేశ్వరరావు, పోలుకొండ సాయి,డా. బి.హెచ్.వి.రామాదేవి,ఎ. సిరీష, బి.విమల తదితర సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు.

విశ్వ వాయిస్

## ఎడిటర్ వాయిస్

### పేదరిక నిర్మూలన

# అసాధ్యమా !

వేద భూమి భారతం. ప్రపంచ మానవాళికి నాగరిక నేర్పిన దేశం భారతం. భిన్నత్వంలో ఏకత్వం సువిశాల భారతం. పురాణ ఇతిహాసాల పునాదులుగా నిర్మితమైంది భారతీయ జీవన తత్వం. అతి పెద్ద ప్రజాస్వామ్యానికి చిరునామా భారతం. 142 కోట్ల అత్యధిక జనాభా నా దేశ స్వంతం. శాంతి, సహనం,సౌభ్రాతృత్వం, సామరస్యాలకు నెలవు భారతం. సవాళు ఎన్ని ఉన్నా స్థిరంగా నిలబడింది నా భరతమాత. ఆర్థిక ప్రగతి రథం పరుగులు పెడుతున్న వేళ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టను పెంచుకుంటున్నది నా మాతృభూమి. సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా ముందడు వేస్తున్న భారతాన్ని పేదరికం, నిరుద్యోగం, అధిక జనాభా, అసమానతలు, అవిద్య, అనారోగ్యం లాంటి పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. గత 78 ఏండ్లుగా సుస్థిర అభివృద్ధిని సాధించినా నేటికీ ఆకలి చావులు, వైద్య ఆరోగ్య సమస్యలు, నిరక్షరాస్యత దేశానికి శాపంగా కొనసాగుతూనే ఉన్నాయి. అత్యధిక యువశక్తి కలిగిన భారతదేశం రేపటి ప్రపంచానికి దారి దీపంగా నిలవడానికి అవిరళ కృషి చేస్తున్నది. ప్రపంచ పేదరిక అధ్యయనాల ప్రకారం, ప్రతి నిమిషానికి 44 మంది భారతీయులు పేదరిక కోరల్లోంచి బయట పడుతున్నట్లు తేలింది. గత రెండు దశాబ్దాలుగా దేశం రుచి చూస్తున్న సాంకేతిక విప్లవం, ఆర్థికాభివృద్ధి వల్ల పేదరికం 56 శాతం నుంచి 28 శాతానికి దిగువన చేరడం హర్షణీయం. దారిద్ర్య రేఖకు దిగువన 5.3 శాతం జనాభా ఉండగా పేదరికం మాత్రం 21.9 శాతం కన్న తక్కువగా నమోదు అవుతున్నది. ఒక వ్యక్తి గౌరవంగా జీవించడానికి అవసరమైన కూడు, గూడు, గుడ్డ లేని ప్రజలను పేదలుగా పిలుస్తున్నాం. ప్రపంచ బ్యాంక్ వివరణ ప్రకారం, కనీస ఆర్థిక వనరులు, విద్య, గౌరవం, ఆరోగ్య భద్రత, సురక్షిత తాగునీరు, పరిసరాలు పరిశుభ్రత, ఉద్యోగ ఉపాధులు లాంటివి లేని వారిని పేదలుగా గుర్తించడం జరుగుతోంది. ఒక వ్యక్తి రోజుకు 3.00 అమెరికన్ డాలర్ల కన్న తక్కువ ఖర్చు చేసినపుడు వారిని అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు వర్గీకరించారు. పేదరికం పెరిగితే అవిద్య, అశుభ్రత, అనారోగ్యం, ఆర్థిక అసమానతలు, పోషకాహార లోపం, ఆకలి చావులు, గృహవసతిలో కొరత, నిరుద్యోగం, బాలకార్మిక వ్యవస్థ లాంటి అవస్థలు పెరుగుతాయి. అనగా పేదరికం అనేది సమాజాన్ని పట్టి పీడించే బహువ్యాధి లక్షణంగా అర్థం చేసుకోవాలి. నీతి ఆయోగ్ వివరణ ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో తలసరి నెలసరి కనీస వ్యయం రూ 1,407/-, గ్రామీణంలో తలసరి నెలసరి వ్యయం రూ 972/- కన్న తక్కువగా ఉన్నట్లైతే వారిని పేదలుగా వర్గీకరించడం జరుగుతుంది. టెన్‌దూల్కర్ కమిటీ అధ్యయనం ప్రకారం, ప్రతి పౌరుడు దినసరి రూ62/- కన్న తక్కువ ఖర్చు చేస్తే పేదలుగా గుర్తించాలి. పేదరికానికి ప్రధాన కారణాలుగా అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం, వనరుల వినియోగంలో లోపం, ధరలు పెరగడం, నిరుద్యోగం, యువతలో నైపుణ్యాల కొరత, శ్రమ దోపిడీ, కాలం చెల్లిన సంప్రదాయాలు, పారిశ్రామిక ప్రగతి మందగించడం, అవినీతి, లింగ అసమానతలు, సామాజిక అవాంతరాలు, నిరక్షరాస్యత, కులమత విభేదాలు, రాక్షస రాజకీయాలు, ఓటు బ్యాంకు పాలనలు లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. గరీబీ హటావో నినాదం కొనసాగుతూనే ఉన్నది. అవినీతి అక్రమాలు కోరలు చాస్తున్నాయి. రాజకీయాలు భ్రష్టు పట్టి పోయాయి. మానవ సంబంధాలు ధనం జపం చేసేతున్నాయి. న్యాయ దేవత కళ్లకు గంతలు కట్టబడి ఉన్నాయి. నీతి, న్యాయం అను మాటలు అసమర్థుల నినాదాలుగా పరిగణించబడుతూ ఎగతాళికి గురి అవుతున్నాయి. ప్రజాధనం అవినీతిపరుల జేబుల్లోకి ఏరులై పారుతోంది. పథకాలు ఎన్ని అమలు చేసినా ఫలితాలు పాతాళానికి పడిపోతున్నాయి. మనిషి మానవత్వాన్ని మరిచి రాక్షసత్వాన్ని నెత్తిన ఎత్తుకుంటున్నాడు. పేదరికానికి విరుగుడుగా రేపటి భవ్య భారత నిర్మాణానికి ఉచిత విద్య, అర్హతకు తగిన పని కల్పన, వైద్య ఆరోగ్య పసతుల కల్పన, గృహ వసతి, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వనరుల కల్పన, పోషకాహార వినియోగం, లాభసాటి



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# నాటక రంగానికి జీవితం అంకితం చేసిన శేఖర్‌బాబు



పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 - ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్ లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి.చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్రభారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంతరాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వ మంగళుడిగా, భవానీ శంకరుడిగా, బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి- పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు. న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘిక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సార్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో-విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాథ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# క్యారక్టర్ ఆర్టిస్టుగా మారిన మిస్టర్



శ్రీహరి (ఆగష్టు 15, 1964 - అక్టోబరు 9, 2013) తెలుగు సినిమా నటుడు. ప్రతినాయకునిగా తెలుగు తెరకు పరిచయమై తరువాత నాయకుడిగా పదోన్నతి పొందిన నటుడు. శ్రీహరి మంచి వ్యక్తిత్వం కలిగిన నటుడు, సాయం కోసం తన దగ్గరకు వెళ్లిన వారికి లేదు అనకుండా సాయం చేసే గుణం కలిగిన మనిషి. శ్రీహరి తాత రఘుముద్రి అప్పలస్వామికి ఐదుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామానికి వలస వచ్చారు. వీరిలో నాలుగవ కుమారుడు శ్రీహరి తండ్రి సత్యన్నారాయణ, తల్లి సత్యవతి. 1964 ఆగస్టు 15న జన్మించాడు. రోడ్డు పక్కన చిన్న పాక వేసుకొని సైకిలు షాపు, సోడాలు అమ్మి జీవనం సాగించారు. శ్రీహరికి శ్రీనివాసరావు, శ్రీధర్ అన్నదమ్ములు. శ్రీహరి ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణ జిల్లా విజయవాడ సమీపంలో జన్మించారు. 1977 లో యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీహరి ఏడవ తరగతి ఉత్తీర్ణుడు అయినాడు. ఆయన తల్లిదండ్రులు గుడివాడకు చెందినవారు కాగా, తరువాత గ్రామంలోని అరెకరం భూమిని అమ్ముకొని హైదరాబాదుకు మకాం మార్చారు. అలా ఆయన చిన్నతనంలోనే బాలానగర్లో స్థిరపడ్డారు. స్టంట్ ఫైటర్‌గా శ్రీహరి కెరీర్‌ను ప్రారంభించాడు. ఆయన జిమ్నాస్టిక్స్లో అథ్లెట్ కూడా. సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు రైల్వే ఆఫీసర్ వంటి ఉద్యోగాలు లభించాయి, కాని ఆయన నటనా వృత్తిని కొనసాగించ డానికి ఆసక్తి చూపినందున ఆయన ఆ ఆఫర్లను తిరస్కరించాడు. ఏటా యలమర్రు గంగానమ్మ జాతరకు శ్రీహరి తప్పనిసరిగా వెళ్ళేవాడు. యుక్తవయసు నుండే శారీరక ధారుడ్యంపై ఎంతో ఆసక్తి కలిగి వుండేవాడు. ఉదయం చదువుకుంటూ, సాయంత్రం శోభన థియేటర్ ఎదురుగా ఉన్న అన్న శ్రీనివాసరావు షెడ్డులో మెకానిక్ గా పనిచేస్తూ ఖాళీ దొరికిన సమయంలో సినిమాలు శోభన థియేటర్ లో చూసేవాడు. హైదరాబాద్ లో నిర్వహించిన అనేక శారీరక ధారుడ్య పోటీలలో పాల్గొని 'మిస్టర్ హైదరాబాద్'గా ఏడుసార్లు అవార్డును సొంతం చేసుకున్నాడు. విశ్వ విద్యాలయం తరపున రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, బహుమతులు గెలుచు కున్నాడు. ఏషియన్ గేమ్స్ లో భారతదేశం తరపున ఆడాలనే కోరిక ఉన్నా అది తీరలేదు.1986లో సినిమాలోకి స్టంట్ మాస్టర్‌గా కెరీర్ మొదలు పెట్టిన శ్రీహరి, అంచెలంచెలుగా నటుడిగా ఎదిగారు. 1989లో తమిళ సినిమా మా పిళ్ళై, తెలుగు 'ధర్మక్షేత్రం' చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన ఆయన విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, నిర్మాతగా వివిధ రకాలుగా రాణించాడు. పోలీస్ చిత్రంతో హీరోగా ఆయనకు మంచి పేరు లభించింది. హీరోగా చేసిన మొదటి చిత్రం 'పోలీస్' అయితే.. హీరోగా చేసిన చివరి చిత్రం 'పోలీస్ గేమ్' కావడం విశేషం. క్యారెక్టర్ ఆర్టిస్టుగా చివరి చిత్రం తుఫాన్. 28 చిత్రాల్లో హీరోగా నటించాడు. రియల్ స్టార్‌గా ఖ్యాతి గడించారు. ఆయన దాదాపు వంద చిత్రాల్లో నటించాడు. జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్ర స్థాయి చాంపియన్ అయిన శ్రీహరి అథ్లెట్ కావాలను కున్నాడు. జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్‌లో పాల్గొనాల్సి ఉన్నా....సినిమాలపై మక్కువతో ఈ రంగంవైపు అడుగులు వేసాడు. దాసరి దర్శకత్వంలో వచ్చిన 'బ్రహ్మ నాయుడు'లో ఆయనకు తెలుగు సినిమాలో నటుడిగా అవకాశం దక్కింది. తాజ్ మహల్ చిత్రంలో పూర్తిస్థాయి విలన్ పాత్రలో కనిపించాడు. 2000వ సంవత్సరంలో వచ్చిన 'పోలీస్' చిత్రం ద్వారా హీరోగా పరిచయం అయ్యాడు. గణపతి, అయోధ్య రామయ్య, శ్రీశైలం, భద్రాచలం, హనుమంతు, విజయ రామరాజు చిత్రాల్లో హీరోగా నటించారు. హీరోగా చేస్తూనే క్యారెక్టర్ ఆర్టిస్టుగా నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బృందావనం, ఢీ, కింగ్, మగధీర, తుఫాన్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చు కున్నాడు. పృథ్వీపుత్రుడు సినిమా ద్వారా వెండితెరకు పరిచయమైన శ్రీహరి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరోగా ఎన్నో సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించాడు. రామ్ చరణ్ హీరోగా నటించిన మగధీరలో షేర్ ఖాన్ పాత్రతో అందరినీ ఆకట్టుకున్న శ్రీహరి, ఇటీవల రామ్ చరణ్ హీరోగా నటించిన తుఫాన్, రఫ్ (2014) సినిమాల్లో నటించాడు.సినిమాల్లో "తెలంగాణ యాస"కు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిన నటుడు శ్రీహరి. ఢీ, కింగ్, డాన్ శీను, బృందావనం, తుఫాన్ వంటి చిత్రాలలో ఆయన పలికించిన సంభాషణలు తెలంగాణ యాసలో ఉన్న సౌందర్యాన్ని ఆవిష్క రించాయి. నిజ జీవితంలో హైదరాబాదీ తెలంగాణ యాసలో ఆయన సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా సాగేది. శ్రీహరి 1991 లో డిస్కో శాంతిగా ప్రసిద్ది చెందిన దక్షిణ భారత నటి శాంతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అక్షర. నాలుగు నెలలకే కుమార్తె అకాల మరణం చెందగా, తన కూతురు అక్షర పేరుతో ఫౌండేషన్ నెలకొల్పి, మేడ్చల్ పరిధిలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని అక్కడి ప్రజలకు మినరల్ వాటర్ ను అందించడంతో పాటు గ్రామంలో అనేక మౌలిక సదుపాయాల సాధనకు కృషి చేశాడు. తమ గ్రామానికి చెందిన శ్రీహరి రాష్ట్ర స్థాయికి ఎదిగి గ్రామం పేరును నలుదిశలా చాటినందుకు గర్వంగా యలమర్రు గ్రామ ప్రముఖులు 1989 సంవత్సరంలో శ్రీహరిని హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ప్రభుదేవా దర్శకత్వంలో తెరకెక్కుతున్న "రాంబో రాజ్‌కుమార్" సినిమా షూటింగ్ నిమిత్తం ముంబై వెళ్లిన శ్రీహరి, అక్కడ తీవ్ర అస్వస్థతకు గురవడంతో వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్టోబరు 9, 2013 న కాలేయ సంబంధ వ్యాధి వలన ముంబై లో కన్నుమూసాడు. 2005 లో నువ్వొస్తానంటే నేనొద్దంటానా చిత్రానికి ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారం అందు కున్నాడు. ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ సహాయ నటుడు అవార్డు (తెలుగు) - నువొస్తానంటే నేనొద్దంటానా (2005)బీ ఉత్తమ విలన్ గా నంది అవార్డు - తాజ్ మహల్ (1995)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు - శ్రీ రాములయ్య (1998)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు - పోలీస్ , రామ సక్కనోడు (1999)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు - విజయ రామరాజు (2000)బీ ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు - నువొస్తానంటే నేనొద్దంటానాకు (2005) లభించాయి.



# డాక్టరేట్ అవార్డు రావడంతో నా జన్మ ధన్యమైయింది

## భారత సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్నయన్నం సురేష్







**భట్టిప్రోలు విశ్వం వాయిస్ న్యూస్ :-**భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు యన్నం సురేష్ గురువారం పలు అవార్డులను అందుకున్నాడు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యన్నం సురేష్ వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు "భారత సేవారత్న"నేషనల్ అవార్డు 2025,మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించారు. యన్నం సురేష్ గత రెండు దశాబ్దాలుగా ఎస్ సి,ఎస్ టీ,బిసి,మైనార్టీల సమస్యలపై పోరాటాలు చేస్తూ మరియు వై.పి. రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ వైస్ చైర్మన్ గాను,సీఎం న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గాను,నేటి స్వేచ్ఛ దినపత్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జిగాను, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాను, యూట్యూబ్ ఛానల్స్ ఓనర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగాను,ఇలా గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్ననలను పొందారు.వై పి రావు చారిటబుల్ ట్రస్ట్ ను పెసర్లంక గ్రామంలో స్థాపించి గ్రామ స్థాయి నుండి నేషనల్ వరకు పదవులను అలంకరించి అన్నిట నంది అవార్డు, స్టార్ గోల్డెన్ అవార్డ్, జాతీయ గురు బ్రహ్మ అవార్డులు ఇలా మరెన్నో అవార్డులను పొందియున్నారు.అలాగే వృత్తి పరంగా మండల స్థాయి రిపోర్టర్ నుండి రాష్ట్ర ఇన్చార్జిగా సేవలందించి పత్రికల యాజమాన్యం మరియు తోటి,ఉద్యోగులు, ఉన్నతాధికారుల మన్నన లను పొంది ఉన్నారు. యన్నం సురేష్ చేసినటువంటి అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి భారత సేవారత్న నేషనల్ అవార్డు 2025 మరియు గౌరవ డాక్టరేట్ 2025 అవార్డులకు ఎంపికైనారు. ఈ సందర్భంగా యన్నం సురేష్ మాట్లాడుతూ డాక్టరేట్ అవార్డు రావడంతో నా జన్మ ధన్యమైందన్నారు.అలానే ఇప్పటికే నేను చేసే అనేక కార్యక్రమాలను గుర్తించి అనేక అవార్డు లు వచ్చాయి ఇప్పుడు ఈ అవార్డులు రావటం చాలా సంతోషంగా ఉండటంతో పాటు బాధ్యతను కూడా పెంచాయన్నారు.మా తండ్రి పేరుతో పెట్టిన వై పి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన మిత్ర బృందంసహకారంతో ముందు ముందు అనేక సేవా కార్యక్రమాలు చేస్తాను అని ఆయన అన్నారు.యన్నం సురేష్ అవార్డులను అందుకున్న నేపథ్యంలో ఆయన మిత్ర బృందం జంగం వాసు, బుల్లెద్దు ప్రతాప్,జంపాని రవి,శొంఠి కామేశ్వరరావు, పీ జీ అరుణశాస్త్రి,కంభం సురేష్,యలవర్తి ప్రవీణ్, మోర్ల కోటేశ్వరరావు, యన్నం చింటూ,శొంఠి వేణు,జడ రవీంద్రబాబు, పెనుమాక వినయ్, బోలిమేర రాజు మరియు బంధువులు,సురేష్ ను అభినందించారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం...

### రాష్ట్రంలోనే తొలిసారిగా మండపేటలో ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** పేద వర్గాలకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని ఏడిద కు చెందిన 21 మంది కి ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రం లోనే తొలిసారిగా ఇళ్ల స్థలాలు పట్టాలు ఇక్కడ పంపిణీ చేయడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రామచంద్రపురం అర్ డి ఓ అఖిల అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడిద చెరువు గట్టు వాకింగ్ ట్రాక్, పార్కు అభివృద్ధి కోసం అక్కడ



ఎన్నాళ్ల నుంచో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి వారికి ఇపుడు పట్టాలు ఇచ్చామని చెప్పారు. ఏడిద తనకు ఎప్పుడూ మెజార్టీ ఇస్తున్నారని పేర్కొన్నారు. అక్కడి స్థలాల్లో గృహ నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడి ప్రజలు చేసిన త్యాగానికి విలువ కట్టలేదని పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గం లో సుమారు ఐదు వేల మంది కి పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరలో స్థలాలు గుర్తించి అర్హులకు అందజేస్తామని చెప్పారు. దీనికి అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అర్ డి ఓ అలేఖ్యను ఆదేశించారు.మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం లో విలీనం చేసేందుకు సబ్ కమిటీ కి విజయవాడ లో వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. అనంతరం 21 మంది కి పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ చుండ్రు శ్రీ వరప్రకాష్,ఏడిద సర్పంచ్ బురిగ ఆశీర్వాదం, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షుడు రామిశెట్టి రాజా, టిడిపి ఇన్ ఛార్జ్ పర్వతనేని వీర్రాజు, తహసిల్దార్ తేజేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ మెహర్ బాబా,అర్ ఐ వాసంతి, ఏడిద వి ఆర్ ఓ లు దుర్గారావు, వెంకటేశ్వరరావు, నరేష్, పద్మ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు వరలజల్లు

### చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** చేనేత కార్మికుల చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇవ్వడం నేతన్నలకు వరమని చేనేత నాయకులు కాదా ఏడుకొండలు ( మాచవరంఏడుకొండలు),పేరిశెట్టి లాలయ్య, మండపేట మున్సిపల్ కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాధం,చింతా వీరభద్రేశ్వరరావు,బట్ట విశ్వనాధం,వాసా రవి కిరణ్ బాబులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోనీ ఏడు చేనేత సొసైటీ లు, చేనేత కార్మికులు అధ్వర్యంలో మండపేట కలువపువ్వు సెంటర్ సర్దార్ వేగుళ్ళ వీర్రాజు విగ్రహం వద్ద గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తొలుత బురుగుంట చెరువు వద్ద వున్న చౌడేశ్వరి రామలింగేశ్వర కళ్యాణ మండపంలో నియోజకవర్గ చేనేతల సమావేశం టిడిపి కౌన్సిలర్ కాసిన కాశీ విశ్వనాధం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మున్సిపల్




మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ చేనేత సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం చిత్త శుద్దితో ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల సమస్యలు తాను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశం అనంతరం అక్కడి నుండి చేనేత వస్త్రాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. కలువపువ్వు సెంటర్ లో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ యంత్రాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడం ఈ రంగానికి ఊతం ఇవ్వడమే నని పేర్కొన్నారు.ఉచిత విద్యుత్ పథకం అమలుకు రూ. 122 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.50 వేల మంది నేత కార్మికులకు, పవర్ లూమ్స్ యంత్రాలపై ఆధారపడిన 11,500 మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. చేనేతకు న్యాయం చేసేది కేవలం టిడిపి ఒక్కటే అని కొనియాడారు. చేనేతలకు ఇచ్చిన మాట నెరవేర్చిన కూటమి ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు,మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ లు ముఖ్య అతిథులు గా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో ఐ టి డి పి నాయకులు దొంతంశెట్టి బాలకేదారీశ్వరుడు (బాల),చేనేత సొసైటీల కార్యదర్శులు,చేనేత కార్మికులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండారు పెదకాపు సేవలు చిరస్మరణీయం....

## కాపు సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభ...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** దివంగత బండారు రామచంద్రరావు(పెదకాపు) సేవలు చిరస్మరణీయమని మండపేట కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు జిన్నూరీ సాయిబాబా పేర్కొన్నారు. మండపేట కాపు భవన్( కళ్యాణ మండపం) లో గురువారం మాజీ టౌన్ టిడిపి అధ్యక్షులు బండారు పెద కాపు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి బాబా మాట్లాడుతూ మండపేట టౌన్ టిడిపి అధ్యక్షులుగా మూడు సార్లు పనిచేశారని పేర్కొన్నారు. కాపు అభ్యుదయ సంఘం కోశాధికారిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. మండపేట కాఫీ హెూటల్ యూనియన్ కార్యదర్శి గా పనిచేసి అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నేతలు మెండు బాపిరాజు, జొన్నపల్లి సూర్యారావు, ఉంగరాల రాంబాబు, అధికారి శ్రీనివాస్, వ్రే సత్యనారాయణ, యళ్ళ శ్రీనివాస్, మచ్చా నాగు,యలంచలి శ్రీనివాసరావు, మీసాల రమణ, శెట్టి నాగేశ్వరరావు, దూలం నాగు, సిరంగు శ్రీనివాస్, గుమ్మిలేరు శ్రీను, తణుకు అశోక్ కుమార్, పేపకాయల సూరిబాబు, కొప్పిరెడ్డి కిట్టయ్య, సాధనాల శివ భగవాన్,లంక శ్రీనివాస్, సత్తి శ్రీను, రత్తయ్య, రాజబాబు, వాదా ప్రసాద్, ఉల్లింకల రామకృష్ణ, గనీశెట్టి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కలిసి రండి కాకినాడ జిల్లాలో కలిపే వరుకు పోరాడుదాం



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ప్రజా ప్రతినిధులు,ప్రజలు ప్రజా సంఘాలు ముందుకు వచ్చి అధికారిక ప్రకటన వచ్చేంతవరకు పోరాటం చేయాలని మాగాపు అమ్మి రాజు అన్నారు.పరిపాలన సౌల భ్యం ప్రజల మనోభవనను గౌరవిస్తూ ప్రభుత్వం తప్పనిసరిగా రామచంద్రపురం నియోజవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని,ఆయా ప్రాంత ప్రజల అభ్యర్థనలు అభ్యంతరాలు ప్రభుత్వం స్వీకరిస్తున్న నేపథ్యంలో తుది ప్రకటన వచ్చేంతవరకు అందరూ సమిష్టిగా పోరాడాలని అమ్మిరాజు అన్నారు. అలాగే ఈ నెల 16వ తేదీ శనివారం స్థానిక చెలికాని రామారావు భవన్ నందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సత్యనారాయణ గాలి%శీ%కి చిట్టిబాబు,కుమారస్వామి, పిడిఎస్యు నాయకులు బి.సిద్దు,మందపల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో గౌతమి వరసిద్ధి వినాయక స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెంలో నూతనంగా పోతంశెట్టి రామిరెడ్డి పార్కు ఎంట్రన్స్ లో నిర్మించిన గౌతమి వరసిద్ధి వినాయక స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. భక్తులు అశేషంగా ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీర్వాదం తీసుకుని సంతృప్తి చెందారని ఆలయ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా గౌతమి వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జెడ్.మేడపాడు ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మండలం జెడ్.మేడపాడులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవస్వామి ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరిగింది. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గరాణి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్,ఎంపీటీసీ డి నాయుడు,వైసిపి రూరల్ అధ్యక్షులు అడబాల బాబ్జీ, సీనియర్ నాయకులు కుచర్ల కోట నరసింహారావు(చిట్టిబాబు),ఆలయ కమిటీ సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు,జెడ్.మేడపాడు, దుప్పలపూడి గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో జాతీయతా భావాన్ని పెంపొందించడమే లక్ష్యం

### కృతివెంటి పెద్రాజు పంతులు డిగ్రీ కాలేజీ యాజమాన్యం




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆన్లైన్ జాతీయస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ జాతీయస్థాయి క్విజ్ పోటీని తెలుగు,హిందీ, ఇంగ్లీష్ విభాగాలు తరఫున నిర్వహించడం జరిగింది.అలానే విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం పోటీలు, నిర్వహించి విద్యార్థులలో జాతీయతా భావాన్ని పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పద్మజ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్,డాక్టర్ రమణ,డాక్టర్ ఎన్ లక్ష్మి,డాక్టర్ ఎన్.సుజాత, శ్రీదేవి ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవు...

## కమీషనర్ టివి రంగారావు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** మండపేట పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలు లో ఉందని ఎవరి వద్దయినా కవర్లు ఉంటే చర్యలు తప్పవని మండపేట మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు హెచ్చరించారు. మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గా రాణి మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావుల ఆదేశాల మేరకు మండపేట పురపాలక సంఘ పరిధిలో అన్ని వార్డులలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేశారు.కె.పి రోడ్, టౌన్ హాల్ రోడ్ లలో వివిధ కిరాణా షాప్ లు, ఫాన్సీ షాప్ లు తనిఖీలు చేశారు. టౌన్ హాల్ రోడ్ లో గల సుమారు 15 షాప్ లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల లో తనిఖీలు నిర్వహించారు. 12 కేజిల సింగిల్ యూస్ ప్లాస్టిక్ , 10 కేజిలు ప్లాస్టిక్ క్యారి బ్యాగ్స్, 300 ప్యాకెట్లు ప్లాస్టిక్ గ్లాసెస్ పట్టుకుని సీజ్ చేశారు.ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల లో పాడైపోయిన కోడి గుడ్లను గుర్తించి పడేశారు. మొత్తం 15 షాప్ లకు గాను 6 షాప్ ల లో సింగిల్ యూస్ , ప్లాస్టిక్ క్యారి బ్యాగ్సులను గుర్తించారు.రు 2,500 ఫైన్ వసూలు చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన జగ్గంపేట విద్యార్థులు

రాష్ట్రస్థాయిలో గోల్డ్, సిల్వర్ మెడల్ లు సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి జూడో పోటీలు సెలెక్ట్

ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట డి ఫిట్నెస్ జిమ్ అధినేత తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో జగ్గంపేట నుండి గుంటూరులో ఆగస్టు9,10 తేదీలలోజరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో జగ్గంపేట విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన బి తేజస్విని, సిల్వర్ మెడల్ సాధించిన కె యేసు రాజు, రజతం సాధించిన ముగ్గురు విద్యార్థులు బి నిఖిల్ సాత్విక్, టీ వైష్ణవి ను ,పి .జైపాల్ లను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు. వీరిలో గోల్డ్ మెడల్ సాధించిన భాష్యం స్కూల్ విద్యార్థిని బి తేజస్విని, సిల్వర్ మెడల్ సాధించిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థి కే ఏసు రాజు వీరిని హర్యానాలో సెప్టెంబర్10, నుండి 14వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ జూడో పోటీలకు ఈ విద్యార్థులు ఇద్దరు సెలెక్ట్ అవటంతో ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి జాతీయ స్థాయిలో కూడా వీరు రాణించి జగ్గంపేటకు మీ మాస్టర్ వెంకటరమణ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జగ్గంపేట నుండి అనేక అవార్డులు తీసుకొస్తూ రాష్ట్రస్థాయిలోను జాతీయ స్థాయిలను జూడో పోటీలకు విద్యార్థులను తయారు చేస్తున్న కరాటే మాస్టర్ వెంకటరమణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కోచ్ కే సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైన జగ్గంపేట భాష్యం విద్యార్థిని



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఈ నెల 9, 10 తేదీల్లో గుంటూరులో నిర్వహించిన సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ జూడో చాంపియన్షిప్లో కాకినాడ జిల్లా జగ్గంపేట భాష్యం స్కూల్ కి చెందిన బత్తుల తేజస్వి ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి, జాతీయస్థాయికి అయ్యారని ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. సెప్టెంబర్ 8వ తేదీన హర్యానాలో జరిగే జాతీయస్థాయి జూడో పోటీల్లో పాల్గొంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు తేజస్విని సత్కరించి జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమెకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగ్గంపేట భాష్యం స్కూల్లో ముందుగానే మధురమైన మురళీగానాలు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట రావులమ్మ నగర్ లోనిగల భాష్యం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులచే ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల గోపికమ్మ, శ్రీకృష్ణుని వేషధారణలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఇది హిందువులకు ముఖ్యమైన పండుగని, శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పండుగను జరుపుకుంటారన్నారు. కృష్ణాష్టమి పండుగ భక్తి, ప్రేమ మరియు ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడి మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

...గౌరవ అధ్యక్షులుగా తొట్టపూడి రాజా....

....అధ్యక్ష, కార్యదర్శులు గా వీరవేణి, వీరమణి ఎన్నిక....



**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ ఎ.పి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ మహాసభ సుందరయ్య భవన్ వీరవేణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి. బేబీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. చంద్రావతి, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

**కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక....**

కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తొట్టపూడి రాజా, అధ్యక్ష కార్యదర్శులుగా కె. వీరవేణి, వీరమణి, కోశాధికారి వరలక్ష్మి, సోషల్ మీడియా ఇంచార్జ్ లక్ష్మి, త్రిప్ట సొసైటీ చామంతి, ఉపాధ్యక్షురాలుగా భవాని, రాజేశ్వరి, అచ్చ రత్నం, తనూజ, సహాయ కార్యదర్శులుగా కనక మహాలక్ష్మి, లక్ష్మి, సత్యవేణి, జ్యోతి కమిటీ సభ్యులుగా దివ్య, సత్య, అమ్మాజీ, సత్యవేణి, అప్పలకొండ, గనిలక్ష్మి, కల్పలత తదితరులు ఎన్నికయ్యారు. మహాసభలో కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

....మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు

....రూ.8 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ....




**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్** ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రజల ఆరోగ్యమే సమాజ ప్రగతికి పునాది అని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి తెలిపారు. గురువారం తమ నివాసం వద్ద వారు కాకినాడ రూరల్ మండలం, కరప మండలానికి సంబంధించి వివిధ గ్రామాల చెందిన 13 మందికి సుమారు 8 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పద్ధతిని ఉపయోగించుకుని త్వరితగతిన చికిత్స పొందే అవకాశం ఉందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సహాయాన్ని పొందవచ్చుని, ఈ సౌకర్యాలను గ్రామ స్థాయిలో అందరికీ చేరవేయడం తమ ప్రధాన కర్తవ్యమని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మరెంతోమందికి సహాయం అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి జి హెచ్ లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఓపి....




**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ సర్వజన సామాన్య ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు మరియు స్త్రీ వ్యాధుల పేషంట్ల సౌకర్యార్థమై ప్రత్యేక ఓపి రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఎంటి బ్లాక్ వద్ద ఏర్పాటు చేయడం జరిగినదని పరిపాలనా అధికారిణి డా.ఎస్.లావణ్య కుమారి ప్రకటనలో తెలిపారు. గర్భిణీ స్త్రీలు తల్లి బిడ్డ విగ్రహం ఎదురుగా ఉన్న గేట్లో నుండి ఆసుపత్రికి వచ్చినచో ఓపి టికెట్ మరియు డాక్టర్ కన్సల్టేషన్ రక్త పరీక్షలు మరియు మందులు అన్నీ కూడా ఎస్ఆర్ఎంటి బ్లాక్ లోనే జరిగేటట్టు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ మార్పును గమనించి ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## ఘనంగా మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి జన్మదిన వేడుకలు



**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్** మాజీ మంత్రివర్యులు తోట నరసింహం సతీమణి, మెట్ల సత్యనారాయణ కుమార్తె వాణి జన్మదిన వేడుకలు కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో గురువారం ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ఆధ్వర్యం లో నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం వ్యాప్తంగా గోకవరం, కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పుట్టిన ఊరైన వీరవరం గ్రామంలో ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఇటువంటి వేడుకలు వందేళ్ల పాటు కొనసాగాలని వైసిపి నాయకులు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలకు జగ్గంపేట మండల వైసిపి అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, శ్రామిక విభాగం అధ్యక్షురాలు గుర్రం మహాలక్ష్మి, యువత అధ్యక్షుడు నక్కిరెడ్డి విష్ణు చక్రవర్తి పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సంసిద్ధం....

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి...




**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాకినాడ పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎస్పీ బిందు మాధవ్, జేసీ రాహుల్ మీనా, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రధాన స్టేజి, అతిధులు, సాధారణ ప్రజలు కుర్చునే ప్రదేశం, స్టాల్స్ ఏర్పాటు, సకటాలు ఏర్పాట్లను ఈ సందర్భంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాల్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసామన్నారు. శుక్రవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరై ఉదయం 9:00 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారన్నారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులు ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ మానీషా, డీఆర్వో వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫిర్మేషన్ ఇంజనీర్ సి.బాబురావు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ ఈవోలకు అవార్డులు....



**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా ఉత్తమ సేవలు కనపరిచే అధికారులకు అవార్డులు ఇవ్వడం ఆనవాయితీ. ఆగస్టు 15 శుక్రవారం జరుగునున్న వేడుకల్లో దేవాదాయశాఖ కు చెందిన ఇరువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందించనున్నారు. తూరంగి శివాలయం ఈవో జి శివబాబు, కాకినాడ పెద్ద మార్కెట్ నూకాలమ్మ దేవస్థానం ఈవో ఎం మురళి వీరభద్రవులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. శుక్రవారం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కలెక్టర్ షామ్మోహన్ చేతుల మీదుగా వీరు అవార్డులు తీసుకొనున్నారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ త్రినాధరావు, డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ నాగేశ్వరరావు,ఇన్స్పెక్టర్ ఫనీంద్రకుమార్,ఈఓ లు సుబ్రహ్మణ్యం,రాజేశ్వరరావు వీరిని అభినందించారు.

## మహిళలకు ఉచిత బస్సుపై హర్షం వ్యక్తం చేసిన య ల్లమిల్లి మహిళలు

సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు పాలాభిషేకం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (య ల్లమిల్లిసీఎం) ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి మహిళలకు కూటమి ప్రభుత్వం శ్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అందిస్తున్న నేపథ్యంలో ఒకరోజు ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు మహిళలు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముఖ్యంగా మహిళలకు ఉచిత గ్యాస్, తల్లికి వందనం, ఉచిత బస్సు అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తూ అభివృద్ధిని సంక్షేమాన్ని సమాంతరంగా అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అందుకే పాలాభిషేకం చేస్తున్నామని మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు గండేపల్లి మండల టిడిపి కార్మిక శాఖ అధ్యక్షులు చీకట్ల నాగరాజు పాల్గొన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

జగన్ రెడ్డికి పులివెందులప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఫలితాల్లో ఘోర ఓటమి తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ రెడ్డికి పులివెందుల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా జగ్గంపేట టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. 30 సంవత్సరాలుగా ప్రజలను భయభ్రాంతులను చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికలు జరగకుండా చేసిన వారికి ప్రజలు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని నెహ్రూ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఒకసారి ఎన్నికల్లో పోటీ చేస్తే అప్పుడు జడ్పిటిసి సభ్యుడిగా డాక్టర్ తులసిరెడ్డి గెలిచారని అనంతరం ఎన్నికలు జరగకుండా చేయడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలు స్వేచ్ఛగా మహిళలు, ప్రజలు ఎన్నికలలో ఓట్లు వేసి జగన్మోహన్ రెడ్డి సొంత అడ్డా లో ఘోరంగా ఓడించారని ఇప్పటికైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని మీ తండ్రిగారి రాజకీయ చతురతలను నేర్చుకోమని నెహ్రూ సూచించారు. పులివెందులలో 685 ఓట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పడడం టిడిపికి 6000ఓట్లు పైబడి మెజార్టీతో గెలుపొందారని చంద్రబాబు తన సీనియార్టీ, వెజినరీ, పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వేములకొండ జోగారావు, ఎర్రబాబు, పిలా మహేష్ ,కర్నాకుల పెద్ద కాపు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతీ భారతీయుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని కోరుతూ నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమంలో భాగంగా గురువారం జగన్నాధపురం శాసనసభ్యు లు వారి స్వగృహం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబుని మర్యాదపూర్వకంగా కలిసి త్రివర్ణ పతాకాన్ని అందించిన కాకినాడ డివిజన్ పోస్టల్ సూపర్నెంటెండెంట్ దాసరి సూర్య ఉమా నాగేశ్వరరెడ్డి. మరియు కాకినాడ సౌత్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ మడుగు లక్ష్మణ్ కుమార్. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ 2022 లో ప్రారంభించబడిన "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా ప్రజలలో దేశభక్తిని పెంపొందించడం మరియు జాతీయ జెండాతో అనుబంధాన్ని బలోపేతం చేయడం, హర్ ఘర్ తిరంగ అని నినాదంతో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి భారతీయుడు ఇంటిపై భారత జాతీయ జెండాను ఎగర వెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా ప్రజలలో దేశభక్తిని పెంపొందించడం మరియు జాతీయ జెండాతో వారి అనుబంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంమని, కావున ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15 వ తేదీన తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు.





# దోసకాయలపల్లి సొసైటీ త్రిసభ్యకమిటీ అధ్యక్షులుగా గంగాధర్

– త్రిసభ్య కమిటీని అభినందించిన బొడ్డు.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** దోసకాయలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా సూదిన గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం దోసకాయలపల్లి సొసైటీలో సీఈవో కొయిడాల శివ అప్పలరాజు ఆధ్వర్యంలో త్రిసభ్యకమిటీ అధ్యక్షులుగా సూదిన గంగాధర్, సభ్యులుగా కర్రీ రాజారావు, ఆళ్ళ శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు కంటే నాగ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు రైతులు, పలువురు ఎన్డీఏ నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి త్రిసభ్యకమిటీ సభ్యులను అభినందిస్తూ పూలమాలలువేసి, సాల్వాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంటే నాగ కేశవరావు, కోరుకొండ కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ గాజింగం అప్పారావు తదితరులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించి, కోపరేటివ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రైతులు సొసైటీలో చెల్లించిన అప్పులకు పక్కా రసీదులు తీసుకొని, బ్యాంకుకు



జమ అయ్యిందో?లేదో చూసుకోవాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో 90% రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ తో పాటు సబ్సిడీపై రైతులు అవసరమైన యంత్ర పరికరాలు అందజేస్తున్నారన్నారు. సీఈవో శివ అప్పలరాజు మాట్లాడుతూ దోసకాయలపల్లి సొసైటీ గతంలో నష్టాల బాటలో పయనించేదని రైతులు సహాయ సహకారాలతో నేడు ఈ ఆర్థిక సంవత్సరానికి సుమారు లక్ష 25వేల రూపాయలు లాభాల్లో పయనిస్తుందన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రైతులు సొసైటీలో తీసుకున్న రుణాలను సద్వినియం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లించినట్లయితే కోపరేటివ్ వ్యవస్థ లాభాల బాట పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు మార్ని రాము, చెరుకూరి బుచ్చిరామన్న, సూదిన సుబ్బారావు, మార్ని బుజ్జి, మద్దిపాటి వెంకన్న దొర, సూదిన సత్యనారాయణ, అడపా వీరబాబు, దూది కాంతారావు, కోర్పు నరేంద్ర, బుద్ధ బాపూజీ, అడ్డాల శ్రీను, సొసైటీ సిబ్బంది, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగులపై అపోహాలు -సత్యాలు అధికారులు తెలియ చేసి ప్రజల్ని అప్రమత్తం చేయాలి

ముంపు ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ముందస్తు గా రిలీఫ్ క్యాంపులు సిద్ధం

– ఆర్డీవో రాణి సుస్మిత



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** రానున్న రోజుల్లో వర్షాలు, పిడుగులు ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు పిడుగులపై ఉన్న అపోహలకు లోనుకాకుండా సురక్షిత చర్యలు తీసుకోవాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. గురువారం మండల స్థాయి అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీలు, ఇతర విభాగాల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత మాట్లాడుతూ, రానున్న 5 రోజులు సిబ్బంది గ్రామస్థాయిలో 24%ఇ%7 అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో ముంపుకు గురైన ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని, టామ్‌టామ్ ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. గట్లు తెగిన లేదా ముంపు ముప్పు ఉన్న గ్రామాల్లో పునరావాస కేంద్రాలు సిద్ధం చేయబడ్డాయని తెలిపారు. పిడుగుల నుండి రక్షణ కోసం ఇంటి పైభాగంలో మెరుపు రాడ్ (లైట్‌నింగ్ అరెస్టర్) అమర్చడం, పొడవైన చెట్లు లేదా విద్యుత్ స్తంభాల కింద నిలవకుండా ఉండడం, పిడుగు సమయంలో విద్యుత్ పరికరాలను ప్లగ్ నుంచి తీసేయడం, నీటి పైపులు లేదా కుళాయి నీటిని వాడకపోవడం, బయట ఉన్నప్పుడు నేలపై పడుకోకుండా మోకాళ్లపై కూర్చోవడం వంటి చర్యలు పాటించాలని సూచించారు.

రిలీఫ్ క్యాంపులు – ముంపు ప్రాంతాల వారీగా సిద్ధం చేసినట్లు తెలిపారు.

1. కొవ్వూరు మద్దూరు జెడ్‌పి హై స్కూల్, మద్దూరు లంక,
2. చాగల్లు .. దారవరం గ్రామం ఎంఎంపీపీ స్కూల్ భవనం, దారవరం ,
3. చాగల్లు తిమ్మరాజుపాలెం గ్రామం ఎంపీయూపీ స్కూల్, తిమ్మరాజుపాలెం,
4. నిడదవోలు తాళ్లపాలెం గ్రామం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్, తాళ్లపాలెం
5. నిడదవోలు రవిమెట్ల గ్రామం ఎంపీ ఎలిమెంటరీ స్కూల్, రవిమెట్ల

ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత విజ్ఞప్తి చేస్తూ ప్రజలను వర్షాలు, పిడుగులు, ముంపు పరిస్థితులలో భయపడకుండా, కానీ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలన్నారు.

# ఈవీఎంల మ్యానిపులేషన్ కంటే ఘోరంగా రిగ్గింగ్ చేసిన టీడీపీ

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ

ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నిక మళ్ళీ జరపాలి

ఓ పక్క ఈవీఎం లపై నమ్మకం పోయి,మరోపక్క రిగ్గింగ్ లు

ఎన్నికల సంఘం ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడే చర్యలు చేపట్టాలి.

జెడ్పిటిసి ఎన్నికలపై మాజీ ఎంపీ భరత్ వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఈవీఎంల మ్యానిపులేషన్ కంటే ఘోరంగా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ రిగ్గింగ్ చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శించారు.స్థానిక సెంట్రల్ జైలు దగ్గర పులివెందుల, ఒంటిమిట్ట ఫలితాలపై ఆయన స్పందించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.వైసిపి ఏజంట్లను కూడా లోపలకు అడుగుపెట్ట నివ్వకుండా అదేపనిగా రిగ్గింగ్ చేసారని భరత్ విమర్శించారు. 2025లో దేశానికి ఎన్నిక ఇలా చేయొచ్చని టిడిపి చూపించిందని ఆయన ఎద్దేవా చేసారు. పోలీసులు అక్కడే ఉన్నారు, కలెక్టర్ అక్కడే ఉన్నారు అయినా ఓట్లు రిగ్గింగ్ చేసి వెళ్లిపోయారంటే వ్యవస్థ ఎక్కడికి వెళుతోందని భరత్ ప్రశ్నించారు. ఎల్లకాలం ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికే ఈవీఎం లను రద్దుచేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతోందని, ఇలాంటి సమయంలో డా బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పరిరక్షకులుగా ఎన్నికలను నిస్పష్టపటంగా జరిపించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం మీద ఉందని భరత్ గుర్తుచేసారు. ఈవీఎంల మ్యానిపులేషన్ గురించి ఒకపక్క దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతోందని, మరోపక్క ఇలా రిగ్గింగ్ లు జరుగుతుండడం వలన వ్యవస్థపై నమ్మకం పోయిందని భరత్ అన్నారు. చిన్న ఎన్నికకు హౌస్ అరెస్టులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వైసిపి వాళ్ళను హౌస్ అరెస్టులు చేసి,మంత్రులు అందరూ అక్కడే తిష్టవేసి,వైసిపి ఏజంట్లను కూడా రానివ్వకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సంఘం స్పందించి సిసి ఫుటేజ్ లు రప్పించుకుని వాస్తవాలు పరిశీలించి, మళ్ళీ ఎన్నిక జరపాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని భరత్ డిమాండ్ చేసారు. మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, జెడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**మిథున్ రెడ్డితో ములాఖత్**

సెంట్రల్ జైలులో రిమాండ్లో ఉన్న వైసిపి లోకసభ ఫ్లోర్ లీడరు మిథున్ రెడ్డిని ఆయన భార్య పెద్దిరెడ్డి లక్ష్మీదివ్య,కుమారుడు వెంకట జశ్విన్ రెడ్డి,మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ కలుసుకున్నారు.

## నల్లా ఛానెల్ పరిశీలన..

– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గోదావరి గట్టున ఉన్న నల్లా ఛానెల్ వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం ఆయన కూటమి నాయకులతో కలిసి నల్లా ఛానెల్‌ను పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మునిగే ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. నల్లా ఛానెల్ వద్ద ఉన్న నీటిని తోడే మోటార్లు మొరాయించకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే హై పవర్ మోటార్లు ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇక వరదలు వస్తే నగరంలో నీట మునిగే ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# పులివెందల ఒంటిమిట్టలో అభివృద్ధికే పట్టం - బొడ్డు.

**79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.**

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గం పులివెందులలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో రెండు చోట్ల అభివృద్ధికి పట్టం కట్టారని రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. గురువారం దోసకాయలపల్లి త్రిసభ్యకమిటీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. త్రిసభ్యకమిటీ అధ్యక్షులు సూదిన గంగాధర్ బొడ్డు వెంకటరమణ చౌదరికి బుద్ధ విగ్రహాన్ని బహుకరించారు. అనంతరం బొడ్డు పాత్రికేయుల తో మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్టలలో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారన్నారు. అనంతరం



ప్రజలకు 79వ స్వతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని, ప్రతి ఇంటిపై భారతీయ మువ్వన్నెల జెండా రెపరెపలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్ని రాము, సూదిన గంగాధర్,మార్ని బుజ్జి, కంటే నాగకేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా సాయంత్రం శ్రీ రాయ్ కిషోరీ కూచిపూడి నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యాన భరత నాట్య ప్రదర్శన జరిగింది. ప్రదర్శన ఆద్యంతం అలరించింది.శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహరాజ్సమక్షంలో జరిగిన ప్రదర్శనను ఆశ్రమ ఇంచార్జి శ్రీపాద హరిదాస బ్రహ్మచారి పర్యవేక్షించారు.10వ తేదీన జరిగిన భగవద్గీత పోటీలోని విజేతలకు 14వ తేదీ సాయంత్రం బహుమతి ప్రదానం చేస్తారు. 16వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి హరి నామ సంకీర్తనం ,ఉట్టి కొట్టడం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, గురుపూజ, ప్రవచనం,రాత్రి 11 గంటలకు బాలగోపాలునికి 108కళాశాలతో పంచామృతాభిషేకం, 108 దీపాలతో మహా హారతి ,గోదావరి మాతకు హారతి ,56 రకాల రాజభోగ నివేదన ,తీర్థ ప్రసాద వితరణ,17వ తేదీన శ్రీ నందోత్సవం ఉంటాయి.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 9,57,558/- రూపాయల విలువ గల చెక్కులను కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు వైద్య ఖర్చుల అవసరార్థం సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కొవ్వూరు పట్టణంలోని అర్హులైన 9 మంది లబ్ధిదారులకు 6,57,558/- రూపాయల చెక్కులను అందజేశామని, చాగల్లు మండలం ఓనగట్ల గ్రామ లబ్ధి దారునికి 3 లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని అందజేశామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దయాన రామకృష్ణ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించాలి - సిఐ పి విశ్వం



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్రయాన్ని సాధించడంలో ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించామని అమరుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం అన్నారు. భారతదేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం కొవ్వూరు పట్టణంలోని హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు తరగతి గదుల అలంకరణ పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం మాట్లాడుతూ వ్యాపారం కొరకై భారతదేశానికి వచ్చిన బ్రిటిష్ వారు దేశాన్ని ఆక్రమించుకొని భారత దేశ గనిది సంపదను దోచుకొని భారతీయులను చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. భారతీయులంతా ఏకమై బ్రిటిష్ వారిపై స్వాతంత్ర ఉద్యమాన్ని ప్రకటించి ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం అని అన్నారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటూ స్వాతంత్ర అమరవీరుల త్యాగాలను ప్రతి భారతీయుడు గురుతు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ జెస్సి నెల్సన్ జర్నలిస్ట్ నల్ల నాయుడు హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొవ్వూరు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా పంపిణీ..



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** బ్రిటిష్ వారు భారతదేశ విడిచి వెళ్లడానికి ముందు రోజే రాజకీయ ప్రయోజనాల కొరకు భారతదేశాన్ని విభజించి, హిందువులను ఊచకోత కు గురిచేసిన సంఘటన ఎప్పటికీ మరిచిపోలేమని భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా లో భాగంగా గురువారం కొవ్వూరు పట్టణంలోని విజయ విహార్ సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 200 జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిష్ వారు నుండి భారత దేశ స్వాతంత్రాన్ని సంపూర్ణంగా పొందడం జరిగిందని ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి ఆనాటి నాయకులు స్వార్ధ ప్రయోజనాల కోసం స్వాతంత్ర భారతదేశాన్ని విభజించి పాకిస్తాన్ ను భారతదేశం నుండి విడదీసి భారతీయ మహిళలపై అత్యాచారాలకు పాల్పడి హిందువులను ఊచకోతకు గురిచేసిన సంఘటన ఎప్పటికీ మరువలేమని అటువంటి పరిస్థితుల నుండి భారతదేశంలో మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో సస్యశ్యామల దేశంగా భారతదేశ విరాజిల్లుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు, కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, కొండపల్లి రత్న సాయి, తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిలను అరెస్టు

- 19 లక్షల రూపాయలు విలువగల 18 బైకులను స్వాధీనం
- మీడియాకు డి.ఎస్.పి (సెంట్రల్ జోన్)కే. రమేష్ బాబు వెల్లడి





**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్, సెంట్రల్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. రమేష్ బాబు ఆదేశాల ప్రకారం రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో బైక్ దొంగతనాలు చేసే వ్యక్తుల మీద ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ ఎస్ కే బాజిలాల్ అధ్వర్యంలో ఎస్ ఐ జి సతీష్, వి నాగరాజు హెచ్సి -588,క్రైమ్ పార్టీ పి సి 521కె.ప్రదీప్ కుమార్, పి సి 1439 ఎస్.వీరబాబు ప్రత్యేక నిఘా పెట్టి ది.వి. 13.08.2025 వ తేదిన రాజమహేంద్రవరం, %=ూ% ఆఫీస్ , మేనక బార్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా బైక్ దొంగతనాలు చేసే ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. ముద్దాయిల ఇంటి సురేంద్ర కాకినాడ, సురేంద్ర పిఠాపురం.వీరిని 13వ తేదీ బుధవారం ఉదయం ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా మేనక బార్ వద్ద ఇరువురిని అదుపులోకి తీసుకొని వారిని విచారించగా సదరు ముద్దాయి ఏ1 అయిన ఇంటి సురేంద్ర 2003 సంవత్సరం నుండి బైక్ దొంగతనాలు చేస్తూ అనకాపల్లి,రామచంద్రాపురం కాకినాడ, పామర్రు,పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నట్లు, సదరు ఇంటి సురేంద్ర బైక్ దొంగతనాలు చేస్తూ చివరిసారిగా రామచంద్రాపురం పోలీస్ వారికి 2024 సం.లో పట్టుబడి, రామచంద్రాపురం సబ్ జైలు లో నుండి బెయిల్ పై బయటకి వచ్చి మరలా అప్పటినుంచి సురేంద్ర పలుచోట్ల బైక్ దొంగతనాలు చేస్తూ, పిఠాపురంకి చెందిన స్టికరింగ్ పని చేసే యేసు పరిచయం అయిన తరువాత వీళ్ళు ఇద్దరు కలిసి ఖరీదు అయిన రాయల్ ఎన్ఫీల్డ్ లు,డ్యూక్ లు,సుజుకి యాక్సిస్ లు, పల్సర్ బైక్ లను దొంగాతనాలు చేస్తూ పోలీస్ లకు పట్టుబడకుండా ఉన్నటువంటి సదరు ముద్దాయిలు మీద ప్రకాష్ నగర్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టి సదురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారిలో ఎ1 ముద్దాయి సురేంద్ర మరియు సురేంద్రతో దొంగతనములు చేస్తూ మరియు దొంగ బైక్ లను కొంటున్న పిఠాపురం కి చెందిన ఏ2 కామిరెడ్డి ఏసుబాబు అలియాస్ యేసు ని కూడా అరెస్ట్ చేసి, సదురు ఇద్దరు ముద్దాయిల వద్ద నుండి రాజమండ్రి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 07 బైక్లు, రాజమండ్రి 3వ టౌన్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 02 బైక్లు ,బొమ్మూరు పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 02 బైక్లు , కడియం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 01 బైక్ ,గోకవరం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లలో 01 బైక్, జగ్గంపేట పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 03 బైక్లు , పెద్దాపురం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 01 బైక్, పిఠాపురం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో 01 బైక్ , మొత్తం 18 బైక్లను రికవరీ చేయటం జరిగింది.

**రికవరీ వివరములు.**

08 రాయల్ ఎన్ఫీల్డ్ బైక్లు , 02 డ్యూక్ బైక్లు , 05 సుజుకి యాక్సిస్ బైక్లు, 02 పల్సర్ బైక్లు మరియు 01 యాక్టివా బైక్ రికవరీ చేయటం జరిగింది. ఈ మొత్తం 18 బైక్ ల విలువ సుమారు 19లక్షలు రూపాయలు. సదరు కేసులలో ప్రతిభ కనపరిచిన, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాజీలాల్, ఎస్సై సతీష్ ఇతర పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఎస్పీ డి.నరసింహా కిషోర్ రివార్డ్ ప్రకటించారు.డీఎస్పీ మాట్లాడుతూ కావున ప్రజలు తమ బైక్ లకు, వీల్ లాక్లు, మరియు జిపిఎస్ లు పెట్టుకోవాలని తగు జాగ్రతలు తీసుకోవలసిందిగా,ప్రకటన ద్వారా తెలియపరిచారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, తెలుగు యువత రాయి సాయి లను ఘనంగా సత్కరించిన కాపు సంక్షేమ సంఘం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయిలను స్థానిక జీవీఆర్ థియేటర్ వద్ద జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలో సాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో కాపులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించి ప్రభుత్వం ద్వారా కాపు సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగ్గురు బైక్ దొంగల అరెస్టు,

34 బైకులు స్వాధీనం.విలువ 14లక్షల10వేలు..

మీడియాకు డి.ఎస్.పి (సెంట్రల్ జోన్)కే.రమేష్ బాబు వెల్లడి డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం సాయంత్రం స్థానిక మూడో పట్టణ పోలీస్ స్టేషన్ నందు డీఎస్పీ కే రమేష్ బాబు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం త్రీటౌన్ (లా అండ్ ఆర్డర్)పోలీస్ స్టేషన్ పరిధిలో రాజమహేంద్రవరం మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో మోటార్ సైకిల్ దొంగతనాలు ఎక్కువగా జరగడం వలన దీని పై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డి.ఎస్.పి.కె రమేష్ బాబు ఉత్తర్వుల ప్రకారం త్రీటౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి.అప్పారావు పర్యవేక్షణలో ఎస్.ఐ అప్పలరాజు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ వి.కృష్ణ, ఎన్.వెంకట రామయ్య,కే. సురేష్ ,చంద్రశేఖర్ మరియు కానిస్టేబుళ్లు బి.విజయ్ కుమార్, మహేష్ పవన్ అనువారు ఆగస్టు14 తేదిన గురువారం ఉదయం రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాతేరు గామన్ బ్రిడ్జి వద్ద వెహికల్ చేకింగ్ నిర్వహించు చుండగా రాజమహేంద్రవరం వైపు నుండి వెంకటనగరం వైపు పోవుచున్న 3 గురు వ్యక్తులను మోటార్ సైకిళ్లతో ఆపి,బండికి సంబందించిన రికార్డు లను చూపించమని అడుగగా వారి వద్ద ఎటువంటి రికార్డులు లేనందున అనుమానంతో వారిని మధ్యవర్తుల సమక్షంలో విచారించడం జరిగింది. ముద్దాయిలు. 1,కుప్పాల రంగారావు, సత్యవాడ గ్రామం, ఉండ్రాజవరం మండలం. 2,గోపిరెడ్డి యోహాన్ పసలపూడి గ్రామం, ఉండ్రాజవరం మండలం,3,సిర్రా బంగారుబాబు ఉండ్రాజవరం మండలం,రికవరీ వివరములు. బైక్ ల సంఖ్య -34,వాహనాల విలువ 14లక్షల 10 వేలు, పై ముద్దాయిల ముగ్గురు వద్ద నుండి 34 మోటార్ సైకిళ్ళ ను సీజ్ వారిని అదుపులోకి తీసుకొన్నాము. వాటిలో 17 మోటార్ సైకిళ్ళ పై రాజమహేంద్రవరం 3 టౌన్ (లా%డ%ఆర్డర్) పోలీస్ స్టేషన్, బీమవరం, గుడివాడ, ఏలూరు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయి ఉన్నవి. గురువారం ముగ్గురు ముద్దాయి లను రిమాండ్ రిపోర్ట్ తో కోర్ట్ వారి ముందు హాజరు పరచడం జరిగింది అని కావున ప్రజలు తమ బైక్ లకు, వీల్ లాక్లు, మరియు జిపిఎస్ లు పెట్టుకోవాలని తగు జాగ్రతలు తీసుకోవలసిందిగా, ఈ పత్రికా ప్రకటన ద్వారా డి.ఎస్.పి తెలియపరిచారు. పై కేసులలో ప్రతిభ కనపరిచిన, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు,అప్పలరాజు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ సిబ్బంది జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోవద్దు..
# ఆనందంగా విద్యాభ్యాసాన్ని చేయండి

ర్యాగింగ్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది...ర్యాగింగ్ పాల్పడవద్దు
జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి
సీనియర్లు రోల్ మోడల్స్ గా ఉండాలి
వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ




**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తన జీవితంలో కూడా ర్యాగింగ్ కు భయపడిన సంఘటనలు ఉన్నాయని, ర్యాగింగ్ విద్యార్థుల్లోని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని ఎవ్వరూ ర్యాగింగ్ కు పాల్పడవద్దని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. గురువారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో యాంటీ ర్యాగింగ్ వీక్ మూడవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి,వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై నన్నయ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఏ విద్యాలయాల్లో ర్యాగింగ్ లేకుండా ఉంటుందో అటువంటి విద్యాలయాల్లో తమ పిల్లలను చేర్చడానికి తల్లిదండ్రులు ఇష్టపడతారని, విద్యార్థులు కూడా ర్యాగింగ్ లేని విద్యాసంస్థల్లో చదవడానికి సుముఖత చూపిస్తారని అన్నారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ కు భయపడి విద్యకు దూరమైన విద్యార్థులు అనేక మంది ఉన్నారని, విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోవద్దని ఆనందంగా విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని అన్నారు. విద్యాలయాల్లో అధ్యాపకుల సమక్షంలో ఏ విధంగా ప్రవర్తిస్తారో బయటకు వెళ్ళిన తరువాత అదే ప్రవర్తనను కలిగి ఉండాలన్నారు. విశ్వవిద్యాలయాల గౌరవం, పేరు ప్రఖ్యాతలు విద్యార్థుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, జూనియర్ విద్యార్థులకు మార్గనిర్దేశకులుగా సీనియర్లు వ్యవహరించాలని తెలియజేశారు. తాను విద్యాభ్యస సమయంలో ర్యాగింగ్ కు భయపడి సెలవు పెట్టిన సందర్భాలు ఉన్నాయని, అటువంటి పరిస్థితులు ఏ విద్యార్థికి రాకూడదని స్పష్టం చేశారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ప్రముఖ వ్యక్తులను విశ్వవిద్యాలయానికి తీసుకురావడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందని, ర్యాగింగ్ వ్యతిరేక వారంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతికి అభినందనలు తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం పట్ల మాత్రమే కాకుండా, గౌరవం, దయ, కరుణతో మెలిగే సంస్కృతి క్యాంపస్ ల ఉండడం ఆనందంగా ఉందన్నారు. ర్యాగింగ్ ఒక వ్యక్తి మనస్సును మచ్చగా మార్చుతుందని, వారి కలలను పూర్తిగా నాశనం చేసే హానికరమైన చర్య అని అభివర్ణించారు. విశ్వవిద్యాలయం యొక్క నిజమైన గుర్తింపు దాని భవనాలలో కాదని, దాని సభ్యులు పంచుకునే సంబంధాలలో ప్రతిబింబమవుతుందని చెప్పారు. ఈ ర్యాగింగ్ వ్యతిరేక వారంలో ప్రతి సీనియర్ విద్యార్థి తమను తాము మార్గదర్శకులుగా మరియు రోల్ మోడల్స్‌గా చూడాలని కోరుకుం టున్నాని అన్నారు. నేరస్థులను శిక్షించడానికి మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థికి ఇది సురక్షితమైన స్థలం అని భరోసా ఇవ్వడానికి మేము ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలు, హెల్ప్‌లైన్‌లు మరియు కఠినమైన క్రమశిక్షణా యంత్రాంగాలను ఏర్పాటు చేసామని తెలియజేశారు. ఫ్రెషర్‌కు స్నేహం, సామరస్యం, అభ్యాసం మాత్రమే దీక్షగా ఉండాలని అన్నారు. భయానికి క్యాంపస్ లో స్థానం లేదని, ఆకాంక్ష, గౌరవం మాత్రమే ఉండేలా చూసుకుందాని పిలుపునిచ్చా రు. తరువాత కలెక్టర్ పి ప్రశాంతి ని వీసీ ప్రసన్నశ్రీ సన్మానించి నన్నయ జ్ఞాపికను అందజేసి అభినందించారు. విద్యార్థులతో కలెక్టర్ మమేకమైన వారితో మాట్లాడారు. విద్యార్థులు కలెక్టర్ ప్రశాంతి,వీసీ ప్రసన్నశ్రీ లతో సెల్ఫీలు దిగారు. అనంతరం శక్తి యాప్, సైబర్ నేరాలపై రాజానగరం ఎసై పి నారాయణమ్మ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. ఉదయ్ భాస్కర్ మరియు విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రైం వాయిస్

### భారత స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం....





**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కాకినాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నుండి బాలజి చెరువు సెంటర్ వరకు 250 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరీబాబు మాట్లాడుతూ అనేకమంది స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా వచ్చిన స్వతంత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు యువకుల మీద ఉందని అన్నారు. 1857 నుంచి 1947 వరకు దేశంలో జరిగిన స్వతంత్రం ఉద్యమం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జరిగిందని, ఈ ఉద్యమంలో మహాత్మ గాంధీ, బాలగంగాధర్ తిలక్ సుభాష్ చంద్రబోస్ దాదాభాయి నౌరోజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భగత్ సింగ్ రాజు గురు సుకుదేవ్ అల్లూరి సీతారామరాజు వంటి ఎంతోమంది అమరుల పోరాట ద్వారా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, అటువంటి సముద్ర భారతదేశాన్ని మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. నాడు బ్రిటిష్ వారు దోపిడీకి వ్యతిరేకంగా ఏదైతే పోరాటం చేసి దేశాన్ని స్వతంత్రం తీసుకొచ్చాము అదే స్వతంత్రం కోసం నేడు పోరాడాల్సిన పరిస్థితి దేశంలో ఉందని అన్నారు, స్వతంత్ర భారతదేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు, భారత రాజ్యాంగంలో హక్కులను వినియోగించుకుంటూ మన బాధ్యతలు కూడా అమలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతదేశంలో నేటికీ అందరికీ విద్య ఉపాధి వైద్యం ఉచితంగా అందన పరిస్థితి ఉందని, దేశంలో అందరికీ ఉచితంగా విద్యను అందించాలని అందరికి చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, దేశంలో ప్రజలందరికీ ఉచితమైన వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్ర భారతదేశంలో కూడా బ్రిటిష్ వారి వల్లే ప్రశ్నించే, సమస్యలు పరిష్కారం కోసం అడిగే వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని ఇటువంటి నిర్బంధాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కార్యదర్శి సిహెచ్ సాహిత్య, నగర నాయకులు రాజేష్, కరుణ్ కుమార్, పవన్, గమిని వేలు, నూకరాజు, భవాని, దేవి,కీర్తన తదితరులు సుమారు 600 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### జిల్లా ఎస్పీ పోలీసు కవాతు పరిశీలన.....




**కాకినాడక్రైమ్ : విశ్వం వాయిస్ న్యూస్** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాకినాడ జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు పోలీసు బలగాల స్వాతంత్ర దినోత్సవ కవాతు సాధన సన్నద్ధతను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పరిశీలన చేసినారు. పోలీసు బలగాల కవాతులో ఉన్న లోపాలను గుర్తించి సిబ్బందికి తెలియచేస్తూ రేపు జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుక రోజున బలగాలు మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా ఈ వేడుకలో పాల్గొను ముఖ్య అతిథికి గౌరవ వందనం చేసే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అతి ముఖ్యమైన పాత్ర పోలీస్ కవాతు అని జాతీయ పతాకానికి వందనం చేసే సమయంలో మైదానంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు జిల్లా ఎస్పీ ఇచ్చారు.ఈ కవాతు పరిశీలనలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పరిపాలన ఎంజెవి భాస్కర్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, ఎస్.బి. డిఎస్పి కేవీ. సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, పరేడ్ కమాండెంట్ ఏఆర్ డిఎస్పి శ్రీహరిరావు, ఆర్ఐ లు శ్రీ నరసింహ మూర్తి , వెంకటరావ్ లు ఆర్మ్డ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### 'శ్రీ అగస్త్య'లో అలరించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు....



**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ శాంతినగర్ లో గల శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్ లో గురువారం ఉదయం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అట్టహాసంగా ఆనందోత్సహాల నడుమ కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. శ్రీ అగస్త్య విద్యాసంస్థల సీనియర్ ఉద్యోగి అల్లుమల్లు ఏలియా, అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల శ్రీ పల్లవి, ప్రిన్సిపాల్ వి.లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బయాలజీ టీచర్ ఎస్.పద్మజ లు మాట్లాడారు. శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డి.యన్.ఆర్) మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో చిన్నతనం నుండే వాటిపట్ల అవగాహన కల్పించే నిమిత్తం ఇటువంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్‌లో కుండపోత

**అదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు జిల్లాలో జనజీవనం స్తంభించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సాగునీటి జలాశయాలు నిండుకుండలా మారాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం, కౌటాల, బెజ్జూర్, తీర్యాని, ఆసిఫాబాద్, వాంకిడి మండలాల్లో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని దహేగాం మండలంలో లోతట్టు గ్రామాలు జలమయం కాగా, కల్వర్టుల పైనుంచి వరద పారుతోంది. ఈ ప్రవాహంతో దహేగాం నుంచి కాగజ్‌నగర్‌కు రాకపోకలు స్తంభించాయి. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం రాంనగర్ బ్రిడ్జి వరద ఉధృతికి పంట పొలాలు నీట మునిగి చిన్న తిమ్మాపూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం తర్ణం వాగు ఉప్పొంగడంతో ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర చంద్రపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు వానాకాలం సీజన్ పంటలకు మొత్తంగా ఊపిరి పోశాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. 25వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో చేరడంతో 2 గేట్లు ఎత్తారు. ప్రాజెక్టు దిగువన 15 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలకు కుమ్రం భీం ప్రాజెక్టుకు భారీ వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 243 అడుగులు కాగా, 5 గేట్లను ఎత్తివేసి 237.65 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకున్నారు అధికారులు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ చేశారు. భారీ వర్షాల




కారణంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సెలవు ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, బోథ్, సిరికొండ పాఠశాలలకు జిల్లా ఇంచార్జి విద్యాధికారి కుష్బూ గుప్తా సెలవు ప్రకటించారు.

**వరద ముంపు నుంచి గర్భిణీని కాపాడిన పోలీసులు**

మంచిర్యాల జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వరద తీవ్రంగా ఉండడంతో ఓ గర్భిణీనీ, ఆమె కుటుంబ సభ్యులు వాగు దాటించే ప్రయత్నాలు చేశారు. ఇబ్బందులు ఎదురుకావడంతో అక్కడి స్థానిక పోలీసులు తాడు సహయంతో గర్భిణిని వాగు దాటించారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది కలిసి తాడు సహాయంతో వాగు దాటి వెళ్లి గర్భిణీని సురక్షితంగా అవతలి ఒడ్డుకు చేర్చారు. మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమస్యలో ఉన్నామని తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి తమకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని గర్భిణీ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు సహాయం చేసిన పోలీసులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రజలు సోషల్ మీడియాలోను ఎస్సై కిరణ్ కుమార్, పోలీసులు చేసిన సహాయాన్నీ ప్రశంసిస్తున్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**రాష్ట్రంలోనే అత్యధికంగా పట్టణానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**

**ప్రజల సహకారంతోనే అభివృద్ధి**

**ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని కాపాడాలి**

**జగిత్యాల :** రాష్ట్రంలోనే జగిత్యాల పట్టణానికి అత్యధికంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో నిర్మించడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం జగిత్యాల పట్టణంలో 41, 42, 43 ,46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు. 150 కోట్లతో జగిత్యాల పట్టణంలో అభివృధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధితో పాటు పచ్చదనం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని, అధికారులు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఆటంకం కలిగించవద్దని, అని ప్రతిపక్షాలను కోరారు. 40 ఇండ్లు కట్టని నాయకులు ఇతర నియోజకవర్గం నుండి ఇక్కడికి వచ్చి 4500 ఇండ్ల మౌలిక వసతులు పై మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు.




ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ ఇంటి చెత్తను మున్సిపల్ సిబ్బందికి ఇచ్చేముందు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. తన ఇంటి నుండే తడి పొడి చెత్త సేకరణ ప్రారంభం కావాలని, చెత్త సేకరణ వేరు చేయకుంటే చెత్త తీసుకోవద్దు అని మున్సిపల్ కార్మికులను కోరారు. ఏదో ఒక సందర్భంలో మార్పు రావాలన్నారు. డంపింగ్ యార్డు లో ప్రహారీ కి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకే 5 కోట్ల నిధులు చెత్త శుద్ధికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రత విషయంలో జగిత్యాల ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అందరిదని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజలకు సేవలకుగాను ప్రతి వార్డుకు వార్డు అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పనిచేయాలన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని వివరిం చారు. ప్రజలందరూ మత సామరస్యాన్ని కాపాడాలని, ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవిం చాలని, హింస అనేది అభివృద్ధికి ఆటంకం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మన్సూర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఖాజిం అలీ, కో ఆప్షన్ హసిబొద్దీన్, మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం, బాలే శంకర్, తోట మల్లికార్జున్, కూతురు పద్మ శేఖర్, కూతురు రాజేశ్, బోడ్ల జగదీశ్, డిష్ జగన్ పంబాల రాము, అహమ్మద్, అంగడి సాయి, ఏ ఓ శ్రీనివాస్ డి ఈ ఆనంద్, వరుణ్, ఏ ఈ శరన్ అనిల్, పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్, ఫిరోజ్, జావేద్, జమిల్, లింగారెడ్డి, గంగాధర్, వార్డు ఇంచార్జ్ అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన అలుపెరుగని సీపీఐ పోరాటం

**సిపిఐ జాతీయ నేత కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి**

**కోరుట్ల :** నిరంతరం బడుగు బలహీన వర్గాల పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం కోరుట్ల డివిజన్ లోని సి. ప్రభాకర్ భవన్లో సుతారి రాములు అధ్యక్షతన జరిగింది. సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో జైత్రయాత్ర మాదిరిగా ఎర్రజెండాలతో ప్రదర్శనలు నిర్వహించాలని పార్టీ చరిత్రను ప్రజలకు పల్లె పల్లెకు వివరించాలని పిలుపునిచ్చారు.. ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర



మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక చర్యల పైన, కార్మిక, ప్రజా, రైతు సమస్యల పైన చర్చలు జరుపుతామన్నారు. భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు ఈ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. వచ్చే నెల సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి సిపిఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి ముక్రం, ములుగురి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, వెన్న మహేష్, ఎత్తండి భూమయ్య, ఎండి ఉస్మాన్, అక్రమ్, పాషా సనిగారపు ప్రవీణ్, మహమ్మద్ మౌలానా, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శులను శాలువలతో సన్మానించారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు

**కరీంనగర్ :** శ్రీకృష్ణుని లీలలు చాలా మహిమాన్వితమైనవని ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని కొత్తపల్లిలో ని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, వావిలాలపల్లిలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ , అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్, కిసాన్ నగర్ లో అల్ఫోర్స్ హై స్కూల్, భగత్ నగర్ లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మంకమ్మతోటలో గల అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా అలంకరించినటువంటి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ పూలమాలలను సమర్పించి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. శ్రీకృష్ణుని చరిత్ర చాలా విశిష్టమైనదని ధర్మము గురించి తెలిపినటువంటి విషయాలు ఆలోచింప చేస్తాయని వారు



చెప్పారు. శ్రీకృష్ణాష్టమిని గోకులాష్టమి జన్మాష్టమని కూడా పిలుస్తారని, శ్రావణ మాసం కృష్ణపక్షంలోని 8వ రోజున వేడుకలను చాలా వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు కృష్ణాష్టమి పరిష్కరించుకుని పలు ఆలయాల్లో శ్రీకృష్ణుని విగ్రహాలకు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వైభవపేతంగా నిర్వహిస్తారని స్వామివారిని ఉయ్యాలలో వేసి ఊపుతానని ఈ ఘట్టం అపూర్వమైనదని అనందాన్ని ఇస్తుందని వారు చెప్పారు చిన్నారులందరు శ్రీకృష్ణ వేషధారణలో సమూహంగా ఏర్పడి ఉట్టి వేడుకలలో పాల్గొంటారని ముఖ్యంగా శ్రీ కృష్ణ జన్మస్థలమైన మధుర లో వారం రోజులపాటు సందడిగా ఈ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించడమే కాకుండా పలు భజనలు కీర్తనలను, శ్రీకృష్ణ వైభవాన్ని తెలిపినటువంటి చరిత్రను చదువుతారని వారు పూర్తి చేశార, స్త్రీలు దాండియా ఆడుతూ పురుషులందరూ వివిధ రకాల వృత్యాలతో స్వామివారిని పూజిస్తారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 25 మంది విద్యార్థులు రాధా గోపిక వేషధారణలో విచ్చేశారు పండుగ వాతావరణాన్ని అని రెట్టింపు చేశారు, వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యంగా గోవర్ధన గొప్పతనం నాటిక చాలా ఆలోచింపజేసింది. ప్రాంగణమంతా జై శ్రీ కృష్ణ జై శ్రీ కృష్ణ నామంతో మారు మ్రోగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్

**మధ్యాహ్న భోజన పథకం, ఉపాధ్యాయుల పనితీరు పై ఆరా**

**తదుపరి విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని సూచన**

**ఎంఈవో, ప్రత్యేక అధికారితో కలిసి పాఠశాలను సందర్శించిన ఎమ్మార్వో**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని, రాజరాజేశ్వరి కాలనీలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాయవరం ఎమ్మార్వో ఐపీ శెట్టి, ప్రత్యేక అధికారి, రామచంద్రపురం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె ఎన్ దొర, మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో తొలుత విద్యార్థుల హాజరు పట్టికలు, సిబ్బంది జాబితా, పాఠశాల నిర్వహణకు సంబంధించిన ఇతర ముఖ్యమైన పత్రాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థుల విద్యా ప్రమాణాలను ప్రశ్నలు అడగడం ద్వారా తెలుసుకున్నారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు, ప్రభుత్వం ద్వారా అందుతున్న మౌళిక వసతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు వివరించారు. తదుపరి విద్యా సంవత్సరానికి పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థుల భోజన మెనూ, వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, వంటశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి ఆయన కీలక సూచనలు చేస్తూ విద్యార్థుల పట్ల జాగ్రత్త కలిగి వ్యవహరించాలని, పాఠశాల తరగతి గదులు ఆకర్షణీయ దృశ్యాలతో విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని, త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఇతర అవసరాలను గుర్తించాలని హెచ్చరించారు. బోధన పద్ధతులు, విద్యార్థులతో ఉపాధ్యాయుల సంబంధాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించక సొంత పిల్లల లానే వారితో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వి.ఆర్.వో శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లొల్ల గ్రామంలో నూతనంగా 63కేవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, లొల్ల గ్రామంలో 63 కేవీఏ డిటిఆర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ చాత్రాతి జానకి రాంబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లొల్ల గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వైట్ల సతీష్, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు సుంకవల్లి గంగరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ సందాక శ్రీనివాసులు, లైన్ ఇన్స్పెక్టర్ తడాల రామకృష్ణ, లైన్ మాన్ శ్రీకాంత్, కూటమి నాయకులు, ట్రాన్స్‌కో సిబ్బంది గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

**అదిలాబాద్ :** పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిందా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు. ఒక్కసారిగా ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అంటున్నారు. అరెస్టులకు భయపడేది లేదని వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. అరెస్టుకు ముందు మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణకుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోడు భూములకు పట్టాలిచ్చి, అటవీ అధికారుల దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి వస్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోడు రైతులను అరెస్ట్ చేయడం పిరికిచర్య అని అభిప్రాయపడ్డారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ జిల్లాకు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. "రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటి. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా అరెస్టు చేయడం దారుణం. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. లగచర్లలో, గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసింది." అని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని, రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ప్రవీణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఎలాంటి నిరసన, ధర్నాలు చేయలేదని శాంతియు తంగా సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు ప్రవీణ్. వారి ఓట్లతో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మాట్లాడడంలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి, కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని, ఎందుకు న్యాయం చేయడంలేదని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని, వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు.

## కళ్ల ముందే కుప్పకూలిన భవనం

**హైదరాబాద్ :** ధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో అధిక వర్షపాతాలు నమోదు అవుతున్నాయి. ఇటు హైదరాబాద్ మహానగరం వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. వరుణాగ్రహానికి రోడ్లు, లోతట్టు కాలనీలు చెరువులు, నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడ ఏ మ్యాన్ హోల్ ఉందో తెలియని పరిస్థితి. నాలాలు కూడా విపరీతంగా ఉప్పొంగి ప్రవహిస్తాయి. భారీ వర్షానికి మూసీ

# నిద్రలో కాళ్లు, చేతులకు తిమ్మిర్లు.. కారణం ఇదే.. మరేం చేయాలి?



ప్రతిరోజు ఎన్ని పనులు చేసినా.. సరైన నిద్ర పోతేనే మనిషికి ఆరోగ్యంగా ఉంటుంది. కానీ కొన్ని కారణాలవల్ల చాలామంది కనీసం 8 గంటల నిద్ర కూడా పోవడం లేదు. దీంతో అనేక కొత్త ఆనారోగ్యాలు వస్తున్నాయి. కొందరు నిద్ర పట్టడానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మరికొందరు ఏవేవో వ్యసనాలకు అలవాటు అవుతారు. అయితే వీటివల్ల తాత్కాలికంగా నిద్ర పట్టినా.. దీర్ఘకాలికంగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇటీవల కొందరు చెబుతున్న ప్రకారం.. నిద్రలో కాళ్లు చేతులు తిమ్మిర్లు వచ్చినట్లు అనిపిస్తున్నాయని అంటున్నారు. అలాగే నిద్రలేచేసరికి చేతులు కాళ్లు అలాగే తిమ్మిర్లు అయి ఉండిపోతున్నాయని అంటున్నారు. నిద్రపోయిన సమయంలో శరీరంలో అనేక చర్యలు జరుగుతూ ఉంటాయి. వీటిలో మెదడు ఎక్కువగా పనిచేస్తూ ఉంటుంది. అయితే ఆరోగ్యకరమైన నిద్ర ఉండడం వల్ల రక్తప్రసరణ మెరుగ్గా ఉండి ఎలాంటి ఆలోచనలు రాకుండా ఉంటాయి. దీంతో శరీరంలోని అవయవాలు కూడా సక్రమంగా ఉండగలుగుతాయి. అయితే ఒక్కోసారి నిద్ర పోయినా సమయంలో చేతుల్లో తిమ్మిర్లు వచ్చినట్టు అవుతుంది. ఎందుకు గళా కారణం సయాటిక్ అనే నాడీపై ఒత్తిడి పెరగడమే.అంతేకాకుండా మణికట్టు నరాలపై ఒత్తిడి పెరగడం వల్ల శరీరానికి రక్తప్రసరణ నెమ్మదిగా మారుతుంది. దీంతో చేతులు, కాళ్లు తిమ్మిర్లుగా మారినట్లు అనిపిస్తూ ఉంటాయి. ఇది ఇలాగే ఉండి ఉదయం లేచే వరకు కొనసాగుతూ ఉంటుంది. దీంతో నిద్రలేచేసరికి నిలబడడానికి కూడా కష్టంగా మారుతుంది. మానవ శరీరం ఎన్నో రకాల విటమిన్ల సమ్మేళనంతో ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఈ శరీరంలో విటమిన్ ల లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. చేతులు, కాళ్లు తిమ్మిర్లు రావడానికి కూడా శరీరంలోని విటమిన్ ల లోపం అని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. శరీరంలో దీ12, దీ6 విటమిళ్ళతోపాటు మెగ్నీషియం లోపం ఉండటం వల్ల ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ సమస్యను నిర్లక్ష్యంగా చేస్తే నరాల బలహీనతగా మారే అవకాశం ఉంటుంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే రక్త ప్రసరణ మెరుగ్గా ఉండే ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. దీ6 విటమిన్ ఉండే అరటిపండు, సోయాబీన్ తో పాటు చేపలు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. ఇవి తినడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దీ12 లభించే మాంసాహారకృతులు తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. అలాగే మెగ్నీషియం కనీసం ఎక్కువగా లభించే ఆకుకూరలు తీసుకోవడం వల్ల తిమ్మిర్ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కేవలం ఈ ఆహారాలు మాత్రమే తీసుకుంటే సరిపోదు. ప్రతిరోజు సరైన వ్యాయామం చేయాలి. రెగ్యులర్గా వ్యాయామం చేయకపోతే రక్తం గడ్డకట్టుకుపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రతిరోజు సమయానికి తగ్గట్టుగా ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. సమతుల ఆహారం లేకపోవడం వల్ల కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

# చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే అలవాట్లు



చెడు కొలెస్ట్రాల్. ఈ పేరు వెంటే కొంతమందికి భయం వేస్తుంది. కానీ వద్దని అనుకున్నా.. రావద్దని కోరుకున్నా.. దాదాపు ప్రతి ఒక్కరిలో ఉంటుంది. అయితే కొందరిలో ఎక్కువగాను.. మరికొందరిలో తక్కువగాను ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ కేవలం నాణ్యత లేని ఆహారం తినడంతోనే కాకుండా.. కొన్ని అలవాట్ల కారణంగా కూడా శరీరంలో వచ్చి చేరుతుంది. ఈ చెడు కొలెస్ట్రాల్ రక్తనాళాల్లో పేరుకుపోవడంతో గుండె సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఎలాంటి అలవాట్లతో ఇది శరీరంలోని రక్తంలో చేరుతుంది? ఇది రాకుండా ఉండాలంటే ఎలాంటి అలవాట్లు ఉండాలి? దీర్ఘకాలిక ఒత్తిడి: కొందరు ఎప్పుడూ ఒకే రకమైన సమస్యతో బాధపడుతూ ఉంటారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆలోచించకుండా.. అది పెద్ద భారంగా మారిందని బాధపడుతూ ఉంటారు. ఇలా దీర్ఘకాలికంగా కొన్ని సమస్యలతో బాధపడే వారిలో కాలేయం కొలెస్ట్రాల్ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కాలేయంలో పేరుకుపోయి ఆ తర్వాత రక్త సరఫరా కాకుండా చేస్తుంది.

సరిపడా నిద్ర లేకపోవడం: ప్రతిరోజు 8 గంటలు నిద్రపోవడంతో ఆరోగ్యంగా ఉండగలుగుతారు. కానీ నేటి కాలంలో ఈ సమయం కూడా నిద్రపోయే అవకాశం ఉండడం లేదు. దీంతో ఇలా నిద్రలేమిటో బాధపడేవారు అనేక రకాల ఆరోగ్యానికి గురవుతున్నారు. ఇందులో భాగంగా నిద్ర లేమితో చెడు కొలెస్ట్రాల్ కూడా శరీరంలో పేరుకుపోతుంది. నిద్రలేమి వల్ల ఒత్తిడి హార్మోన్స్ ఎక్కువగా తయారవుతాయి. ఇది వల్ల చెడు కొలెస్ట్రాల్ అధికంగా పెరిగి గుండె సమస్యలకు దారితీస్తూ ఉంటుంది. శీతల పానీయాలు: కొందరు సరదా కోసం శీతల పానీయాలు సేవిస్తూ ఉంటారు. అయితే ఇవి రెగ్యులర్గా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ రక్తంలో పేరుకు పోతుంది. దీనివల్ల రక్తం సరఫరాలో అడ్డంకులు ఏర్పడతాయి. ఇది దీర్ఘకాలికంగా ఉండడంతో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల సాధ్యమైనంతవరకు శీతల పానీయాలు తగ్గించే ప్రయత్నం చేయాలి.

గంటల తరబడి కూర్చోవడం: వివిధ పనుల కారణంగా గంటలు తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలో తగ్గిపోతుంటాయి. దీంతో రక్తం లో చెడు కొలెస్ట్రాల్ పెరిగి గుండె సమస్యలు వస్తూ ఉంటాయి. ఒకే చోట ఎక్కువసేపు కూర్చోవడం వల్ల రక్తప్రసరణలో ఇబ్బందులు ఉంటాయి. అందువల్ల ఒకేచోట గంటల తరబడి కూర్చునే ప్రయత్నం చేయకూడదు. చిరుతిళ్లు: బయట దొరికే ప్రాసెస్ ఫుడ్ తో పాటు చిరు తిండ్లు ఎక్కువగా తినడం వల్ల అధిక బరువు పెరుగుతూ ఉంటారు. దీంతో ఆటోమేటిగ్గా చెడు కొలెస్ట్రాల్ పెరుగుతూ ఉంటుంది. ఈ కొలెస్ట్రాల్ అధికంగా కావడంతో మానసికంగా ఇబ్బందులకు గురవుతూ ఉంటారు. ఫలితంగా ఆలోచన శక్తి కూడా తగ్గిపోతుంది. అందువల్ల బయట ఫుడ్ కోసం చూడకుండా ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకునే ప్రయత్నం చేయాలి. బయట విక్రయించే ఆహార పదార్థాల్లో చక్కెర నిల్వలు ఎక్కువగా ఉంటాయి. దీంతో వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో షుగర్ లెవెల్స్ పెరిగిపోయి చెడు కొలెస్ట్రాల్ అధికమయ్యే ప్రమాదం ఉంది.

# ఈ సమస్యలు ఉన్నవారు తినకూడదంట..




వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి.. దీనిలోని పోషకాలు ఎన్నో సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తాయి.. కానీ వెల్లుల్లిని చాలా జాగ్రత్తగా తీసుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. వెల్లుల్లి తినడం వల్ల కొంతమందికి సమస్యలు వస్తాయని.. దీని విషయంలో అవగాహనతో ఉండాలని పేర్కొంటున్నారు. వెల్లుల్లిలో పోషకాలతోపాటు.. ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. అయితే.. వెల్లుల్లిని అనేక భారతీయ వంటశాలలలో చాలా సంవత్సరాలుగా సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తున్నారు. వెల్లుల్లిని ఉపయోగించి మసాలా వంటకాలు, అలాగే పలు ప్రత్యేక వంటకాలు తయారు చేస్తారు. ఆయుర్వేదంలో దీనిని ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇందులో ఉండే అల్లిసిన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, గుండె-రక్షణ లక్షణాలు ఉన్నాయి.. ఇవి గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కానీ దాని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వెల్లుల్లి అందరికీ ఆరోగ్యకరమైన ఎంపిక కాదు.. కొంతమందికి దానిని తినడం ద్వారా సమస్యలు రావొచ్చు లేదా వారికి ఉన్న వ్యాధి తీవ్రమవుతుంది. వెల్లుల్లికి రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. అందువల్ల, గుండెపోటు ప్రమాదం ఉన్నవారు దీనిని తీసుకోవడం మంచిది. కానీ ఒక వ్యక్తి ఇప్పటికే వార్ఫరిన్ లేదా ఆస్పిరిన్ వంటి రక్తాన్ని పలుచబరిచే మందులను తీసుకుంటుంటే, వెల్లుల్లిని ఎక్కువగా తినడం వల్ల అంతర్గత రక్తస్రావం జరుగుతుంది.. కావున వీరు తీసుకోకూడదు.. ముఖ్యంగా శస్త్రచికిత్స లేదా గాయం సందర్భాలలో అస్సలు తినొద్దు.. వెల్లుల్లి దిగువ అన్నవాహిక స్పింక్టర్ కండరాన్ని సడలించి, కడుపులో ఆమ్లం పెరిగి యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణమవుతుంది. ఇది గుండెల్లో మంట, వికారం వంటి +జు=ఐ లక్షణాలను పెంచుతుంది. కాబట్టి మీరు ఈ సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లిని తక్కువగా తినండి.. లేదా అస్సలు తినకండి.. వెల్లుల్లిలో ఫ్రక్టాన్ అనే కార్బోహైడ్రేట్ ఉంటుంది, ఇది అలాంటి వారిలో గ్యాస్, ఉబ్బరం మరియు నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఈ లక్షణాలను తగ్గించడానికి ఆహారం తీసుకుంటున్న వ్యక్తులు వెల్లుల్లిని తినకూడదు. కొంతమందికి వెల్లుల్లి అలెర్జీ ఉంటుంది. ఇది నోరు, గొంతులో మంట, వికారం, తీవ్రమైన సందర్భాల్లో అనాఫిలాక్టిక్ ప్రతిచర్యకు కారణమవుతుంది. అలెర్జీ ఉన్నవారు వెల్లుల్లికి దూరంగా ఉండటం బెటర్. గర్భధారణ సమయంలో, పాలిచ్చే మహిళలు వెల్లుల్లి పరిమిత పరిమాణంలో తీసుకోవడం సురక్షితం.. కానీ పెద్ద పరిమాణంలో తీసుకుంటే.. ఇది గర్భాశయ సంకోచాలను పెంచుతుంది. పాలిచ్చే ఎక్కువ వెల్లుల్లి తినడం వల్ల దాని బలమైన వాసన పాలలోకి వెళుతుంది.. ఇది శిశువు తినే విధానాన్ని ప్రభావితం చేస్తుంది.

# కీళ్ళను దెబ్బతీసే నడక అలవాట్లు..



ఆరోగ్య దృష్ట్యా సాధారణంగా ఇటీవల చాలా మంది వాకింగ్‌కు ప్రిఫరెన్స్ ఇస్తున్నారు. అలాగే నడక అనేది మనం ప్రతిరోజూ దాని గురించి నిజంగా ఆలోచించకుండా చేసే పని. కానీ మీరు నడిచే విధానం కీళ్ల నొప్పులను మరింత తీవ్రతరం చేస్తుందని నిపుణులు సూచిస్తుంటారు. కాలక్రమేణా మనం అలవాటు చేసుకునే కొన్ని అలవాట్లు, సాధారణంగా తెలియకుండానే మన మోకాళ్లు, తుంటి, చీలమండలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఒక చిన్న మార్పు కానీ పెద్ద తేడాను కలిగిస్తుంది. మీరు మీ పాదం మీ ముందు పడుతుందని అర్థం చేసుకుంటే, మీరు దానిని దాటినప్పుడు అది మీ సమతుల్యతను దెబ్బతీస్తుంది. మీ కాలు మీద ఒత్తిడిని కలిగిస్తుంది. మడమ నేలను బలంగా తాకుతుంది. కాగా ఆ షాక్ మీ కీళ్ల గుండా ప్రయాణిస్తుంది. తక్కువ, వేగవంతమైన దశలతో నడవడం సాధారణంగా మీ శరీరానికి మంచిది. మీ చేతులు ప్రయాణం కోసం మాత్రమే కాకుండా, సమతుల్యంగా ఉండటానికి కూడా సహాయపడతాయి. అవి చాలా గట్టిగా లేదా ఎక్కువగా ఊపుతూ ఉంటే, మీరు కొంచెం దూరంగా ఉన్నట్లు అనిపించవచ్చు.

# బ్రోకలీ తినే అమ్మాయిలకు అలర్ట్..!



బ్రోకలీ ఎంతో పోషకమైన ఆహారం. రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. దీని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు దీనిని పొరబాటున కూడా తినకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రోకలీ ఎంతో పోషకమైన ఆహారం. రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. దీని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు దీనిని పొరబాటున కూడా తినకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్న మహిళలు (హైపోథైరాయిడిజం) బ్రోకలీకి దూరంగా ఉండాలి. ఇందులో థైరాయిడ్ గ్రంథి పనితీరుకు అంతరాయం కలిగించే గాయిట్రోజెన్‌లు ఉంటాయి. అందువల్ల థైరాయిడ్ సమస్యలు ఉన్న దీనిని తినకూడదు. జీర్ణశయాంతర (జీర్ణ) సమస్యలు ఉన్న మహిళలు కూడా బ్రోకలీ తినకూడదు. బ్రోకలీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి దీనిని ఎక్కువగా తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం సమస్యలు ఏర్పడతాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న మహిళలు బ్రోకలీని ముట్టుకోకూడదు. ఇందులో ఆక్సలేట్లు ఉంటాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లను పెంచుతాయి. అలాగే కొంతమంది మహిళలకు బ్రాసికా కుటుంబంలోని కూరగాయలకు అంటే బ్రోకలీ, కాలీఫ్లవర్ తింటే అలెర్జీ వస్తుంది. ఇది దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. అలాగే గర్భిణీలు అధిక మొత్తంలో బ్రోకలీ తినకూడదు. బ్రోకలీ తక్కువ మొత్తంలో తీసుకుంటేనే గర్భిణీలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది.

## బిజినెస్

### ఓన్లీ పేరుతో యాప్‌ను ప్రారంభించిన ర్యాపిడో




బైక్ టాక్సీ ప్లాట్‌ఫామ్ ర్యాపిడో ఫుడ్ డెలివరీ రంగంలోకి ప్రవేశించింది. ప్రస్తుతం రైడ్ సేవలు అందిస్తున్న ర్యాపిడో యాప్, వ్యాపార విస్తరణలో భాగంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టింది. ఇందుకోసం 'ఓన్లీ' పేరుతో ఒక యాప్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం బెంగళూరులో ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ నేపథ్యంలో వావ్, ఈట్ ఫిట్, క్రిస్పీ, క్రీం వంటి బ్రాండ్లతో ర్యాపిడో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఫ్లాట్‌ఫామ్‌పై చాలా వరకు ఆహార పదార్థాల ధరలు రూ.150 లోపే ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో జొమాటో, స్విగ్గీ ఫ్లాట్‌ఫామ్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విభాగంలో గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో సిద్ధమైంది. రెస్టారెంట్ల నుంచి కేవలం 8-15 శాతం కమీషన్ మాత్రమే వసూలు చేయడం ద్వారా ఈ రంగంలో రాణించాలని ర్యాపిడో భావిస్తోంది.2015లో బైక్ ట్యాక్సీ ప్లాట్‌ఫామ్‌గా తన కార్యకలాపాలు ప్రారంభించిన ర్యాపిడో, ఒక దశాబ్ద కాలంలోనే దేశంలో రైడ్ షేరింగ్ రంగంలో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. 500కు పైగా నగరాల్లో ర్యాపిడో సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే తన బైక్ సేవలను ఉపయోగించి వ్యక్తిగత రెస్టారెంట్లకు డెలివరీ సేవలను ర్యాపిడో అందిస్తోంది.

### ఇకపై 4 గంటల్లో చెక్కుల క్లియరెన్స్




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు భారీ గుడ్ న్యూస్ తెలిపింది. చెక్కుల క్లియరెన్స్ సమయాన్ని రెండు రోజుల నుంచి కేవలం 4 గంటలకు తగ్గిస్తూ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతోంది. చెక్ ట్రంకేషన్ సిస్టమ్‌ను బ్యాచ్ ప్రాసెసింగ్ నుంచి ఆల్వేస్ క్లియరింగ్, 'ఆన్-రియలైజేషన్-సెటిల్‌మెంట్' విధానానికి మార్చనుంది. ఈ కొత్త విధానం రెండు దశల్లో అమలు కానున్నట్లు పేర్కొంది. మొదటి దశ(అక్టోబర్ 4, 2025 - జనవరి 2, 2026)లో ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఒకే ప్రెజెంటేషన్ సెషన్ ఉంటుంది.బ్యాంక్ బ్రాంచ్‌లకు వచ్చిన చెక్కులను వెంటనే స్కాన్ చేసి క్లియరింగ్ హౌస్‌కు పంపాలి. డ్రా కావాల్సిన చెక్కులను బ్యాంకులు సాయంత్రం 7:00 గంటలలోపు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. లేకపోతే అవి ఆమోదించబడినట్లు భావించి సెటిల్‌మెంట్‌కు చేర్చబడతాయి. రెండవ దశ(జనవరి 3, 2026)లో చెక్కుల గడువు సమయం ౹౦3 గంటలకు మారుతుంది. అనగా ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్య వచ్చిన చెక్కులను మధ్యాహ్నం 2:00 గంటలలోపు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. సెటిల్‌మెంట్ పూర్తయిన తర్వాత, క్లియరింగ్ హౌస్ ఆమోదం/తిరస్కరణ సమాచారాన్ని ప్రెజెంటింగ్ బ్యాంక్‌కు పంపుతుంది. ప్రెజెంటింగ్ బ్యాంక్ ఈ సమాచారాన్ని ప్రాసెస్ చేసి, ఒక గంటలోపు కస్టమర్‌కు విడుదల చేయాలి. చెక్కుల క్లియరెన్స్ సామర్థ్యాన్ని మరింత పెంచడం, సెటిల్‌మెంట్ రిస్క్‌ను తగ్గించడమే లక్ష్యంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మార్పుల గురించి బ్యాంకులు తమ కస్టమర్లకు అవగాహన కల్పించాలని =దీ× ఆదేశించింది.

# వెండి నగలు కొంటున్నారా.. ఒకటో తేదీ నుంచి కొత్త రూల్స్



భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాలు ధరిస్తారు. బంగారం తర్వాత ఆ స్థానాన్ని వెండి భర్తీ చేస్తోంది. బంగారంతో పాటు వెండి నగలు సైతం ధరిస్తుంటారు. అయితే, బంగారం మాదిరిగానే వెండికి సైతం నిబంధనలు అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు వెండి ఆభరణాలకు సైతం హాల్ మార్కింగ్ తప్పనిసరి చేసే కొత్త రూల్స్ అమలు చేయనుందని పలు నివేదికలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 1, 2025 నుంచి వెండి నగలకు హాల్ మార్కింగ్ ఉండే విధానం అమలులోకి తీసుకురాబోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఇది ఇప్పటికే బంగారానికి అమలు చేసిన విధానం మాదిరిగా ఉంటుందని సమాచారం. భారతీయ ప్రామాణిక బ్యూరో ప్రకారం వెండి నగలకు 900, 800, 835, 925, 970, 990 అనే ఆరు రకాల ప్యూరిటీ స్థాయిలను నిర్ధారించనున్నారు. వెండి ఆభరణాల స్వచ్ఛతను బట్టి ప్రత్యేకంగా ఉండే 6 అంకెల హాల్ మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ జారీ చేయనున్నారు. ప్రతి నగపై ఈ హాల్ మార్క్ ముద్రిస్తారు. ఈ కొత్త విధానం ప్రస్తుతం అమలవుతున్న హాల్ మార్కింగ్ విధానాన్ని భర్తీ చేయనుంది. కేంద్ర ప్రభుత్వం బంగారం హాల్ మార్కింగ్‌ను తప్పనిసరి చేస్తూ 2021లో ఆదేశాలు జారీ చేసింది. హాల్ మార్కింగ్ అంటే విలువైన లోహాల ఆభరణాలలో లోహపు స్వచ్ఛతను తెలియజేస్తుంది. స్వచ్ఛతను అధికారికంగా నమోదు చేసే ఒక ప్రత్యేక ప్రక్రియ. భారత్‌లో బీఐఎస్ హాల్ మార్కింగ్ అనేది ఆభరణాలు చట్టబద్ధమైన స్వచ్ఛత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. సెప్టెంబర్ 1, 2025 నుంచి వెండి ఆభరణాలకు హాల్ మార్కింగ్ స్వచ్ఛందం కానుంది. బంగారానికి అమలు చేసిన మాదిరిగానే ఉంటుంది. ప్రతి నగపై 6 అంకెలతో కూడిన ౧ఖ×ణ నంబర్ ముద్రిస్తారు. దాని ద్వారా ఆ నగ స్వచ్ఛత తెలుసుకోవచ్చు. కొనుగోలుదారులు బీఐఎస్ కేర్ యాప్‌లో వెరిఫై ౧ఖ×ణ ఫీచర్ ద్వారా ఆభరణాల స్వచ్ఛతను తనిఖీ చేయవచ్చు. దీంతో హాల్ మార్క్ లేని, నకిలీ, కల్తీ ఉత్పత్తుల నుంచి రక్షణ పొందవచ్చు. బంగారం నగలకు 999, 970 అంటూ ప్యూరిటీ నిర్ధరిస్తారు. బంగారు ఆభరణాలు తయారు చేసిన తర్వాత కచ్చితంగా హాల్ మార్క్ ముద్రించాల్సి ఉంటుంది. కొనుగోలు చేసే ముందు ఈ హాల్ మార్క్ తనిఖీ చేయాలి. దానిపైనే నగకు సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయి. ప్రత్యేకమైన నంబర్ సాయంతో తనిఖీ చేయవచ్చు.

## ఇప్పుడే అమెరికా టారిఫ్ ప్రభావం అంచనా వేయడం తొందరపాటే

భారత దిగుమతులపై అమెరికా 50 శాతం సుంకం ప్రకటించిన తర్వాత భారత ఆర్థికవ్యవస్థ పడే ప్రభావం గురించి ఇప్పుడే ఓ అంచనాకు రాలేమని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు.బుధవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. భారత జీడీపీ వృద్ధిపై సుంకాల ప్రభావాన్ని అంచనా వేయడం తొందరపాటు అవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వృద్ధి 6.3 శాతం నుంచి 6.8 శాతం వరకు ఉంటుందని ఆయన అంచనా వేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధి రేటు నెమ్మదిస్తుందనే సంకేతాలేమీ కనిపించడం లేదన్నారు. రాజకీయ స్థిరత్వం, స్టాక్ మార్కెట్లో ఉన్న అవకాశాలు, శ్రామిక శక్తి, కొనసాగుతున్న వృద్ధి నేపథ్యంలో దేశం జీడీపీకి వచ్చిన ప్రమాదమేమీ లేదని, అంతకుముందు ఈ పరిస్థితులు తయారీ సంస్థలను ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉన్నాయని నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ(ఏఐ), సెమీకండక్టర్ల రంగాల్లో భారత్ పోటీ పడాలని భావిస్తోందని, అందుకు తగిన చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో అమెరికా సుంకాల ప్రభావం ఎంతమేరకు ఉంటుందనే విషయంపై స్పష్టతకు సమయం పడుతుంది. ఇతర ప్రధాన ఆర్థికవ్యవస్థల మాదిరిగానే, భారత్ కూడా తన జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా, ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికా 25 శాతం సుంకాన్ని అమలు చేస్తోంది. రష్యా చమురు కొనుటున్న కారణంగా డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు



సుంకం మరో 25 శాతం ఆగస్టు 27 నుంచి వర్తించనుంది.

# టీమిండియా మాతో ఆడకపోవడమే మంచింది.. ఆడితే ఆ చావుదెబ్బను ఊహించలేము: పాక్ మాజీ

## స్పోర్ట్స్

పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఇటీవల The Game Plan అనే యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భారత్ తమతో ఆడకపోతేనే మంచిదని అభిప్రాయపడ్డాడు. ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భారత్ తమతో మ్యాచ్‌లను ఎలాగైతే బాయ్‌కాట్ చేసిందో ఆసియా కప్‌లోనూ అలాగే చేస్తే బాగుంటుందని అన్నాడు. ఒకవేళ భారత్ ఆసియా కప్‌లో తమతో మ్యాచ్‌లు ఆడేందుకు ముందుకు వస్తే మాత్రం వారు కొట్టే చావుదెబ్బను ఊహించలేమని తెలిపాడు. ఇలా జరగకూడదని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. బాసిత్ అలీ చేసిన ఈ వ్యాఖ్యలు పాక్ అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. బాసిత్ వ్యాఖ్యలపై పాక్ మీడియా కూడా దుమ్మెత్తిపోస్తుంది. మరోవైపు భారత అభిమానులు మాత్రం బాసిత్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నారు. కరెక్ట్‌గా చెప్పాడంటూ సోషల్‌మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. తాజాగా పాక్ విండీస్ చేతిలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న తర్వాత బాసిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. విండీస్‌తో జరిగిన చివరి వన్డేలో పాక్ 92 పరుగులకే ఆలౌటై, 202 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ఈ ఓటమితో పాక్ విండీస్‌కు 35 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌ను కోల్పోయింది. ఈ ఓటమి తర్వాత బాసిత్ అలీ పాక్ జట్టుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇలాంటి జట్టుతో భారత్ లాంటి పటిష్ట




జట్టును ఎప్పుడు ఓడించాలంటూ కామెంట్లు చేశాడు. కాగా, యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్లో జరిగే ఆసియా కప్-2025లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ సెప్టెంబర్ 14న జరగనుంది. ఈ టోర్నీలో ఇరు జట్ల మధ్య మరిన్ని మ్యాచ్‌లు జరిగే ఆస్కారం? కూడా ఉంది. దీనికి ముందు పాక్‌తో ఆడేందుకు భారత ప్రభుత్వం సమ్మతించాలి. పాక్‌తో ఆడే విషయమై భారత క్రీడాభిమానులు, క్రికెట్ విశ్లేషకులు, మాజీలు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు క్రికెట్ వేరు, దేశ సమస్య వేరని అంటుంటే.. మరికొందరు మాత్రం నీచ బుద్ధి ఉన్న పాక్‌తో క్రికెటే కాకుండా ఏ ఆట ఆడకూడదని భీష్మించుకూర్చున్నారు.

### జపాన్‌లో టీమిండియా కెప్టెన్.. ఆకస్మిక పర్యటనపై అనుమానాలు..?

ఆసియా కప్-2025 కోసం భారత జట్టును మరో రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. అంతా సజావుగా సాగితే ఒకటి రెండు మార్పులు మినహా అంతా అనుకుంటున్న జట్టే యూఏఈకి (ఆసియా కప్ వేదిక) వెళ్లనుంది. ఈ పరిస్థితుల్లో రెవ్‌స్పోర్ట్స్ అనే ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్‌కు చెందిన రోహిత్ జుగ్లన్ అనే జర్నలిస్ట్ బాంబును పేల్చాడు. ఆసియా కప్ సెలెక్షన్‌కు ముందు టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జపాన్‌లో ఉన్నాడని సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. స్కై జపాన్‌ను ఎందుకు వెళ్లాడో చెప్పని జుగ్లన్.. అతను ఆసియా కప్ ఆడతాడా లేదా అన్న అనుమానులు మాత్రం వ్యక్తం చేశాడు. టీమిండియాను బీసీసీఐ కార్యకలాపాలను దగ్గర ఫాలో? అయ్యే జుగ్లన్ ఈ పోస్ట్ చేయడంతో టీమిండియాలో ఏదో జరుగుతుందని అభిమానులు చర్చించుకుంటున్నారు. అసలే గత కొద్ది రోజులుగా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌నే భారత టీ20 కెప్టెన్‌గానూ నియమించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. చాలా మంది మాజీలు కూడా ఈ వాదనను సమర్థిస్తున్నారు. గిల్ టెస్ట్ కెప్టెన్‌గా తన తొలి పర్యటనలోనే (ఇంగ్లండ్) విజయవంతం కావడంతో అతనికి మద్దతు పెరిగింది. ఈ పరిస్థితుల్లో స్కై విదేశాలకు వెళ్లడం



అనుమానాలకు తావిస్తుంది. వాస్తవంగా మేజర్ టోర్నీలకు జట్టు ఎంపిక సమయంలో కెప్టెన్లు కూడా సెలెక్టర్లతో డిస్కషన్స్‌లో పాల్గొంటారు. అయితే స్కై కెప్టెన్ అయినప్పటి నుంచి ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ కనిపించలేదు. బీసీసీఐ పెద్దలు స్కైను తాత్కాలిక కెప్టెన్ అనుకున్నారో ఏమో కానీ అతనికి అంత సీన్ ఇవ్వలేదు. స్కై కూడా వరుస విజయాలు సాధించినా ఎప్పుడూ కెప్టెన్‌లా(ఆఫ్ ద ఫీల్డ్) ప్రవర్తించలేదు. తాజా పరిస్థితులను బట్టి చూస్తే స్కై కెప్టెన్సీకి కాలం చెల్లినట్లు కనిపిస్తుంది. ఆసియా కప్‌కు గిల్‌నే కెప్టెన్‌గా ఎంపిక? చేసి, స్కైను సాధారణ ఆటగాడిగా కొనసాగమని చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇది తెలిసే స్కై ఆసియా కప్ నుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లు వినికిడి. గిల్‌ను కొందరు బీసీసీఐ పెద్దలు ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా ప్రమోట్ చేస్తున్నట్లు తెలుస్తుంది. రోహిత్ రిటైరయ్యాక వన్డే పగ్గాలు కూడా గిల్‌కేనని సంకేతాలు అందాయి. మిగిలింది టీ20 కెప్టెన్సీ. దీన్ని కూడా గిల్‌కే కట్టబెడితే ఓ పని అయిపోతుందని బీసీసీఐలో ఓ కోటరీ యత్నిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో స్కై బలపశువు కావచ్చు.

### పదిహేడేళ్లకే తొలి శతకం.. చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఓటమిని తప్పించాడిలా..!




వరల్డ్ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు ఎందరున్నా.. సచిన్ టెండూల్కర్ పేరు ఒక బ్రాండ్. దాదాపు మూడు దశాబ్దాలు తనదైన కవర్ డ్రైవ్స్, అప్పర్ కట్ షాట్లతో అభిమానులు అలరించాడీ దిగ్గం. కోహ్లీ, రోహిత్.. గిల్ తరం కుర్రాళ్లకు స్ఫూర్తిగా మారిన అతడి ఆటకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు. భారత క్రికెట్‌పై చెరగని ముద్రవేసిన సచిన్.. సరిగ్గా ఇదే రోజు అంతర్జాతీయ క్రికెట్‌లో మొదటి శతకం సాధించాడు. ప్రపంచ క్రికెట్‌ను శాసించిన వీరుడి ఆగమనాన్ని చాటిన ఆ సెంచరీకి 35 ఏళ్లు అవుతోంది. భారత జట్టు 1990లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆగస్టు 14న ఇంగ్లండ్ మేటి బౌలర్లను ఎదుర్కొంటూ నాలుగో ఇన్నింగ్స్‌లో పదిహేడేళ్ల సచిన్ విశ్వరూపం చూపించాడు. రవి శాస్త్రి, నవ్‌జోత్ సిద్ధూ, కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. జట్టును ఆదుకునేందుకు కంకణం కట్టుకున్నాడీ ముంబైకర్. 35 పరుగులకే 2 వికెట్లు.. ఆపై 109 వద్ద వరుసగా రెండు వికెట్లు పడడంతో టీమిండియా ఓటమి ఖాయమనుకున్నారంతా. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో 68 పరుగులతో మెరిసిన సచిన్.. అదే ఉత్సాహంతో అసమాన పోరాటపటిమతో క్రీజులో పాతుకుపోయాడు. డెవాన్ మాల్కొల్మ్, అంగుస్ ఫ్రేజర్, ఎడ్డీ హెమ్మింగ్స్ మైక్ ఆర్థర్టన్‌తో కూడిన పటిష్టమైన ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్నాడు. కపిల్ దేవ్(26), మనోజ్ ప్రభాక(67 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సచిన్ ఈక్రమంలోనే కెరీర్లో తొలి శతకం నమోదు చేశాడు. 189 బంతుల్లో17 ఫోర్లతో 119 రన్స్ కొట్టి మ్యాచ్ డ్రాగా ముగిసేలా చూశాడు. టీనేజ్ నుంచే జట్టుకోసం నేనున్నా అనే ధోరణితో ఆడిన సచిన్ పేరు, ప్రతిష్టలు వచ్చాక కూడా అదే వైఖరితో ఉండేవాడు. నూనూగు మీసాల వయసులోనే క్రికెట్‌లో ఎన్నో సంచలనాలు సృష్టించాడు టెండూల్కర్. అన్న అజిత్ ప్రోత్సాహంతో.. గురువు అచ్రేకర్ శిక్షణలో రాటుదేలిన సచిన్ యావత్ భారతం గర్వించదగ్గ క్రికెటర్‌గా అవతరించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో రికార్డు స్కోర్ (1,5921).. వన్డేల్లో తొలి ద్విశతకం (2009లో దక్షిణాఫ్రికాపై).. ప్రపంచ కప్‌లో అత్యధిక సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. ఇలా మాస్టర్ బ్లాస్టర్ ఘనతలకు ఇలాంటి కొలమానాలు చాలానే. భారత జట్టు అద్భుత విజయాల్లో భాగమైన సచిన్.. 2011 వన్డే వరల్డ్ కప్ విక్టరీతో తన ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకున్నాడు. అనంతరం రెండేళ్లకు .. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఈ దిగ్గజ ప్లేయర్ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున తన మెరుపులతో అలరించాడు. ఆపై.. ముంబై మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆదే జట్టు తరఫున అర్జున్ టెండూల్కర్ 2024లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. దాంతో, ఐపీఎల్‌లో ఒకే జట్టుకు ఆడిన మొదటి తండ్రీకొడుకులుగా రికార్డు నెలకొల్పారిద్దరూ.



# కూలీ వచ్చేది ఆ ఓటీటీలోనే.. ఎన్ని కోట్లకు దక్కించుకున్నారంటే?

రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాకు భారీగా ప్రమోషన్లు చేశారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగార్జున తొలిసారి విలన్‌గా నటించడం.. ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషించడంతో ఈ మల్టీస్టారర్ మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని అంతా ఊహించారు. కానీ అందరి అంచనాలు తలకిందులయ్యాయి. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వస్తోంది.

ఓటీటీ వివరాలు

ఇకపోతే ఈ సినిమా డిజటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. దాదాపు రూ.120 కోట్లకు ఈ హక్కుల్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్లో రిలీజైన ఎనిమిది వారాల తర్వాతే కూలీ ఓటీటీలోకి రానుంది. అయితే సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుందంటే మాత్రం ఇంకా ముందే ఓటీటీలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# ప్రశాంత్ వర్మ క్రేజీ ప్లాన్.. ఈ అమ్మడితో సూపర్ ఉమెన్ సినిమా



ప్రశాంత్ వర్మ.. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కువగా వినిపిస్తుంది. ఈ యంగ్ డైరెక్టర్ తెరకెక్కించే సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. అ అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు ప్రశాంత్ వర్మ. డిఫరెంట్ కంటెంట్ తో సినిమాలు తెరకెక్కిస్తూ హిట్స్ అందుకుంటున్నాడు ఈ కుర్రదర్శకుడు. అ సినిమా తర్వాత రాజశేఖర్ హీరోగా కల్కి అనే సినిమా తెరకెక్కించాడు. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అలాగే 2021లో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాతో హిట్ అందుకున్నాడు. ఈ సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించిన తేజ హీరోగా మారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇక తమన్నా ప్రధాన పాత్రలో దట్ ఈజ్ మహాలక్ష్మి అనే సినిమా చేశాడు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాలేదు.

ఇక ఈ ఏడాది హనుమాన్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలను లేకుండా వచ్చిన హనుమాన్ సినిమా ఏకంగా మూడు వందల కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో తేజ సజ్జ కూడా మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. హనుమంతుడి నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాడు ప్రశాంత్ వర్మ. ఇక ఇప్పుడు జై హనుమాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జై హనుమాన్ సినిమాతో హనుమంతుడి పాత్రలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటిస్తున్నాడు. ఇటీవలే ఆయనకు సంబందించిన పోస్టర్ ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ పేరుతో మరికొన్ని సినిమాలను కూడా తెరకెక్కించనున్నాడు ఈ యంగ్ డైరెక్టర్. కాగా వాటిలో ఓ సూపర్ ఉమెన్ సినిమా కూడా ఉండనుంది. ఆ సినిమాలో హీరోయిన్ గా ఓ హాట్ బ్యూటీ నటిస్తుంది. ఆమె పేరు జ్ఞానేశ్వరి . ఈ అమ్మడు మిస్టర్ అండ్ మిస్, ఏమి సేతుర లింగ, మంత్ ఆఫ్ మధు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడిని ప్రధాన పాత్రలో పెట్టి ప్రశాంత్ వర్మ ఓ సూపర్ ఉమెన్ సినిమా చేస్తున్నాడు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్నీ తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ హాట్ బ్యూటీ ఫోటోలకుకుర్రకారు ఫిదా అవుతున్నారు.

# కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా 'ఇస్మార్ట్ శంకర్' ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత 'డిస్కో రాజా', 'అదుగో', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి సినిమాల్లో నటించినా%ౌ% అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. "యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది" అని తెలిపింది.

ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.



# 'సితారే జమీన్ పర్' మూవీ ఆఫర్.. రెండు రోజులు మాత్రమే

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. యూట్యూబ్‌లో రన్ అవుతున్న ఈ సినిమాను చూడాలంటూ రూ. 100 చెల్లించాల్సి ఉంది. పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం రెంట్ తాజాగా తగ్గించారు. థియేటర్‌లో ప్రదర్శన అనంతరం నేరుగా యూట్యూబ్‌లోనే ఈ మూవీని ఆయన విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం వంటి భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉంది. ఇండిపెండెన్స్ డే కానుకగా సితారే జమీన్ పర్ సినిమాను కేవలం రూ. 50లకే చూడొచ్చని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ చిత్రాన్ని చూడాలని ఆసక్తి ఉంటే యూట్యూబ్‌లో కేవలం రూ. 50 చెల్లిస్తే సరిపోతుంది. అయితే, ఈ ఆఫర్ కేవలం ఆగష్టు 15 నుంచి 17 వరకు మాత్రమే ఉంటుంది. ఇదే విషయాన్ని చెబుతూ ఆమిర్ ఖాన్ ఒక వీడియో విడుదల చేశారు. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీ జూన్ 20న థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. ఈ చిత్రం గురించి మహేశ్‌బాబు ప్రశంసలు కురిపించారు. సితారే జమీన్ పర్ అందరి మనసులు దోచుకుంటోందని ఆయన అన్నారు. ఈ మూవీ మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది. అలాగే చప్పట్లు కొట్టేలా చేస్తుందని చెప్పారు. ఈ సినిమా చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారని ఆయన అన్నారు. సితారే జమీన్ పర్ మూవీలో ఆమిర్ ఖాన్, జెనీలియా జంటగా నటించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ నిర్మించారు. ఈ చిత్రంలో ఆరోష్ దత్తా, గోపీకృష్ణ వర్మ, సంవిత్ దేశాయ్, వేదాంత్ శర్మ, ఆయుష్ భన్సాలీ, ఆశిష్ పెండ్సే, రిషి షహానీ, రిషబ్‌జైన్ , నమన్ మిశ్రా, సిమ్రాన్ మంగేష్కర్ వంటి వారు కీలకపాత్రల్లో నటించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com